APTEL /26/A1193

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 185 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 మంగళవారం 25 ఆగస్టు 2026 వెల : 05/-

## కొత్త మొక్కజొన్న వంగడం

# ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి

**- విదేశీ హైబ్రిడ్ విత్తనాల వాడకాన్ని తగ్గించుకోవాలి - స్వదేశీ విత్తనాలకే ప్రాధాన్యం ఇవ్వాలి**
**- రైతులను సూచించిన రాధాకృష్ణన్ - సిఎం చంద్రబాబు, గవర్నర్ నజీర్ హాజరు**








ముసునూరు, ఆగష్టు, 24 : ఏలూరు జిల్లా ముసునూరులో గోర్మే పాప్‌కార్నికా సంస్థ ఆధ్వర్యంలో జన్యువరంగా మార్పు చేయని (నాన్-జీఎంఓ) మొక్కజొన్న వంగడాన్ని భారత ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆవిష్కరించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన కార్యక్రమంను జ్యోతి ప్రజ్వలనతో ఉప రాష్ట్రపతి చేయగా, వందేమాతరం, జనగణమన జాతీయ గీతాలు, మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాలతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ మాట్లాడుతూ విదేశీ హైబ్రిడ్ విత్తనాల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వదేశీ పరిజ్ఞానంతో ఆహార భద్రత మరియు స్వయం సమృద్ధిని సాధించడం అత్యంత కీలకమైన అంశం అన్నారు. భారతదేశం భవిష్యత్తులో పాప్‌కార్న్ దిగుమతి చేసుకోకుండా ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతోందని ప్రశంసలు అందుతున్నాయన్నారు. దేశ జీడీపీ, స్థూల విలువ జోడింపు లో వ్యవసాయ రంగం సుమారు 1/5వ వంతు వాటాను కలిగి ఉండటమే కాకుండా, 46.1% మందికి ఉపాధిని, 55% జనాభాకు జీవనాధారాన్ని అందిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోందన్నారు. ఈ క్రమంలో 8 రాష్ట్రాల్లో దాదాపు 17,500 మంది రైతులు 40,000 ఎకరాల్లో ఈ పంటను సాగు

2 లో

## ప్రైవేట్ సంస్థలకు ఇస్రోలో స్థానం

**- ఇస్రో భవిష్యత్‌పై జైరామ్ రమేశ్ ఆందోళన**



న్యూఢిల్లీ, ఆగస్ట్ 24 :భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో భవితవ్యంపై రాజకీయ దుమారం మొదలైంది. ఇస్రోను మోదీ సర్కారు బలహీన పరుస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరామ్ రమేష్ ఆరోపించారు. ఆరు దశాబ్దాలుగా ఇస్రో నిర్మించుకున్న సామర్థ్యాలను ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేసే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు. ఇస్రో భవిష్యత్ పాత్రకు సంబంధించి ఇటీవల వెలువడిన వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని జైరామ్ రమేష్ పేర్కొన్నారు. రాకెట్ల తయారీ, ప్రయోగ వాహనాల ఉత్పత్తిలో ఇస్రో పాత్రను గణనీయంగా తగ్గించి, ప్రైవేట్ సంస్థలకు ఎక్కువ బాధ్యతలు అప్పగించే దిశగా ప్రభుత్వం వెళ్తోందని ఆయన ఆరోపించారు. శాస్త్రవేత్తలు, సాంకేతిక

2 లో

## పులివెందుల తాగునీటి పథకానికి పునరుజ్జీవం

- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో తీరుతున్న దాహార్తి
- గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన మెగా వాటర్ గ్రిడ్ పథకంపై ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి
- జల్ జీవన్ మిషన్, అమరజీవి జలధారల కింద సుమారు రూ. 280 కోట్ల కేటాయింపులు
- 96 శాతం ఓవరాల్ ప్రాజెక్టు పనులు.. 99 శాతం పైప్‌లైన్ నిర్మాణం పూర్తి
- తుది అంకానికి నీటి శుద్ధి ప్లాంట్ పనులు
- పులివెందుల పట్టణం, గ్రామీణం, సింహాద్రిపురం మండలాల్లో 100 శాతం పూర్తయిన పనులు
- లింగాల మండల పరిధిలో 24 ఆవాసాలకు తాగునీటి సరఫరా



పులివెందుల, ఆగస్టు 24 : జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధార కింద రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన తాగునీటి ప్రాజెక్టులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకువెళ్తున్నారు. గత ప్రభుత్వంలో ప్రారంభించి నిర్లక్ష్యం చేసిన పథకాలకు సైతం ప్రత్యేక ప్రాధాన్యమిచ్చి ముందుకు తీసుకువెళ్తున్నారు. వైఎస్సార్ కడప జిల్లా, పులివెందుల నియోజకవర్గంతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకం

2 లో

## ఛాంపియన్ షిప్ వేడుకల్లో అపశృతి

**- హోంమంత్రి అనితకు డ్రోన్ తాకి స్వల్ప గాయం**



తిరుపతి, ఆగస్టు 24: అమరావతి ఛాంపియన్‌షిప్ ప్రారంభ వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. . బ్యాటరీ ఛార్జింగ్ తగ్గిపోవడంతో డ్రోన్ కిందపడిపోయింది. హోంమంత్రి వంగలపూడి అనితపై డ్రోన్ కూలింది. దీంతో మంత్రి కుడి చెయ్యిపై స్వల్ప గాయమైంది. వెంటనే అప్రమత్తమైన వైద్య సిబ్బంది.. అనితకు చికిత్స అందజేశారు. ఒక్కసారిగా డ్రోన్ కూలడంతో కొద్దిసేపు అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది.

## హర్యానాలో దిగ్భ్రాంతికర ఘటన

**- భర్తను చంపి పేగులూడదీసిన భార్య**

చండీఘడ్,ఆగస్ట్24 :హర్యానాలోని కురుక్షేత్రలో జరిగిన ఒక దిగ్భ్రాంతికర హత్య కేసు వెలుగులోకి వచ్చింది. ఒక మహిళ తన భర్తను చంపి, అతడి పేగులు బయటకు తీసి దారుణానికి పాల్పడింది. ఆ తర్వాత ఇంటి యజమాని చూశాడనే భయంతో భయాందోళనకు గురై ఇంటి పైకప్పు మీది నుంచి కిందకు దూకేసింది. ప్రస్తుతం ఆమె హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. కురుక్షేత్రలోని పెహోవా రోడ్డులో ఉన్న రాజ్ ప్యాలెస్ సమీపంలో రాజేష్, విమలా దేవి ఓ అ÷-దదె ఇంట్లో నివసిస్తున్నారు. ఇటీవల రాజేష్, విమలా దేవి ఏదో విషయమై గొడవపడ్డారు. ఆ గందరగోళాన్ని విని ఇంటి యజమాని రింకు డాబా మీదకు పరుగెత్తాడు. అక్కడ అతడు చూసిన దృశ్యం అచ్చం క్రైమ్ సినిమాలోని సన్నివేశంలా ఉంది. రాజేష్ రక్తపు మడుగులో పడి ఉన్నాడు. అతడి శరీరం

2 లో

### మహిళలకు తమిళ సిఎం

## విజయ్ వరాలు

**- ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల ప్రకటన**
**- ట్రాన్స్ జెండర్లకు కూడా ఉచిత బస్సు సౌకర్యం**



చెన్నై, ఆగస్టు 24 : తమిళనాడు అసెంబ్లీ వేదికగా మహిళలపై ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ వరాల జల్లు కురిపించారు. ఎన్నికల హామీ మేరకు సోమవారం పలు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. బడ్జెట్ సమావేశాల

2 లో

## యువతే దేశ భవిష్యత్‌కు కీలకం

**20వేల మంది యువతతో మాటామంతీ: కోటంరెడ్డి**



నెల్లూరు, ఆగస్టు 24:స్వామి వివేకానంద, శ్రీశ్రీ చెప్పినట్టు యువత పాత్రే దేశానికి కీలకమని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. నేడు యువత.. దేశ భవిష్యత్తు కోసం ఆలోచిస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులన్న తేడా లేకుండా యువత రాజకీయ నాయకులను ప్రశ్నిస్తోందని.. ఇది మంచి నిర్ణయ మని.. దీన్ని తాను కూడా స్వాగతిస్తున్నట్లు చెప్పారు. 20 వేల మంది జెన్‌జీ యువతతో 55 రోజుల పాటు 51 చోట్ల మాటామంతి నిర్వహిస్తున్నామని తెలిపారు.

2 లో

# హాస్టళ్లలో ఆహార నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదు

**- విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం**

**- హాస్టళ్ల నిర్వహణపై సంబధిత అధికారులతో సమీక్ష**





ఆలూరు, ఆగస్టు 24: ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడరాదని బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత అధికారులను, హాస్టల్ వార్డెన్లను ఆదేశించారు. సోమవారం ఆలూరు మండల కేంద్రంలో వసతి గృహాల నిర్వహణ, జౌళి శాఖ, సంబంధిత అంశాలపై మంత్రి ఎస్. సవిత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో తమ పిల్లలను ప్రభుత్వ హాస్టళ్లలో చేర్పిస్తున్నారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.భోజన నాణ్యతను వార్డెన్లు స్వయంగా పరిశీలించాలి హాస్టళ్లలో విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థులకు వడ్డించే ముందు వార్డెన్లు, సంబంధిత సిబ్బంది ఆహారాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను నిర్ధారించాలని సూచించారు. భోజనం రుచికరంగా, నాణ్యంగా, విద్యార్థుల ఆరోగ్యానికి అనుగుణంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. హాస్టళ్లలో ఫుడ్ క్వాలిటీ విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం అవసరమైన వనరులను సమకూరుస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం అధికారుల ప్రధాన బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రస్తుత హాస్టల్ వ్యవస్థను మరింత మెరుగుపరచడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. శాశ్వత హాస్టల్ భవనాల నిర్మాణం, అవసరమైన మౌలిక వసతుల కల్పనపై కూడా ప్రభుత్వం దృష్టి సారిస్తోందని తెలిపారు. విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని తక్షణమే పరిష్కరించేందుకు వార్డెన్లు హాస్టళ్లలో అందుబాటులో ఉండాలని మంత్రి సవిత స్పష్టం చేశారు. హాస్టల్ నిర్వహణలో వార్డెన్ల పాత్ర కీలకమని, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. వార్డెన్లు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పోస్టులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో ప్రతి శాఖ పనితీరులో మరింత మెరుగుదల కనిపించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. హాస్టళ్లలో సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో పూర్తి బాధ్యతతో పనిచేయాలని, ప్రభుత్వం ప్రతిష్ట పెరిగేలా ప్రతి అధికారి, వార్డెన్, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. పాఠశాలలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించి,వారి ద్వారా అవసరమైన టేబుళ్లు, ఫర్నిచర్ తదితర సామగ్రిని సమకూర్చడంతో పాటు సీఎస్ఆర్ నిధులు, వ్యాపారవేత్తల సహకారాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

**నేతన్న సేవలో రెండో విడత ప్రక్రియను వారంలోగా పూర్తి చేయాలి**

నేతన్న సేవలో పథకం రెండో విడతలో అర్హత కలిగిన ప్రతి నేతన్నకు ప్రభుత్వ ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టాలని బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి అధికారులను ఆదేశించారు. చేనేత రంగానికి సంబంధించిన పథకాల అమలు, లబ్ధిదారుల డేటా, పెండింగ్ దరఖాస్తులు, సిస్టమ్ వెరిఫికేషన్ తదితర అంశాలపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆదోని, ఎమ్మిగనూరు డేటాపై సమీక్ష సమీక్షలో ఆదోని ప్రాంతానికి సంబంధించిన నేతన్నల వివరాలను మంత్రి పరిశీలించారు. తిరస్కరణకు గురైన దరఖాస్తుల స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, అర్హత ఉన్న ఏ ఒక్క నేతన్న కూడా ప్రభుత్వ ప్రయోజనం నుంచి దూరం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. రాబోయే నేతన్న సేవలో కార్యక్రమం, జాతీయ చేనేత దినోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని రెండో విడత ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. ఇప్పటికే 100 శాతం పార్టిసిపేషన్‌సాధించిన ప్రాంతాలను ఆదర్శంగా తీసుకుని, ఇంకా సాచ్యురేషన్ సాధించని ప్రాంతాల్లో అర్హులైన నేతన్నలందరినీ గుర్తించి వచ్చే వారం రోజుల్లో ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. చేనేత సొసైటీలు, షోరూమ్‌లలో ఉత్పత్తుల విక్రయాలను పెంచేందుకు ప్రత్యేక మార్కెటింగ్ చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఇతర ప్రముఖులను సంప్రదించి చేనేత ఉత్పత్తుల కొనుగోళ్లను ప్రోత్సహించాలని తెలిపారు. చేనేత ఉత్పత్తులపై అందుబాటులో ఉన్న రాయితీలు, డిస్కౌంట్లపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. చేనేత కార్మికుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి సవిత పేర్కొన్నారు. జిల్లా లో నేతన్నలకు అందుతున్న ఉచిత విద్యుత్తు నూతన సేవలో పథకం అమలు విషయాలపై అడిగి తెలుసుకున్నారు. పథకాల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి నేతన్నకు ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టాలని ఏడి నాగరాజు ను ఆదేశించారు.

# కొత్త మొక్కజొన్న వంగడం ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి

చేస్తూ, ఎటువంటి అప్పుల ఊబిలో పడకుండా మంచి లాభాలు అర్జిస్తున్నారన్నారు. రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం-కిసాన్, పీఎం ఫసల్ బీమా యోజన, కిసాన్ క్రెడిట్ కార్డులతో పాటు మహిళా సంఘాలకు ఆధునిక సాంకేతికతను జోడించే 'నమో డ్రోన్ దీదీ' వంటి పథకాలు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయన్నారు. అదే సమయంలో, వ్యవసాయాభివృద్ధికి సీఎం చంద్రబాబు రైతు బజార్లు, సహజ వ్యవసాయం వంటి విధానాల ద్వారా అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమన్నారు. దీనికితోడు భవిష్యత్ వ్యవసాయ సమృద్ధి కోసం దక్షిణ భారత నదుల అనుసంధానం మరియు అన్ని జిల్లాలకు సమగ్ర సాగునీటి సౌకర్యాల కల్పన అత్యంత ఆవశ్యకమని స్పష్టమవుతోందన్నారు. రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని ముసునూరులో దేశంలోనే మొట్టమొదటి నాణ్యమైన, నాన్-జీఎమ్ఓ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాలను ఆవిష్కరించడం మరియు 8 రాష్ట్రాల ఉత్తమ రైతులకు సన్మానం చేయడం సంతోషకరమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు, ఆహార భద్రతకు రైతాంగమే వెన్నెముక అని, 140 కోట్ల మందికి అన్నం పెడుతూ 45 శాతం మందికి వ్యవసాయ రంగం ఉపాధి కల్పిస్తోందని గుర్తుచేశారు. వరి, గోధుమల తర్వాత మొక్కజొన్న దేశంలో 3వ అతిపెద్ద పంటగా నిలుస్తోందని, ఎల్-నినో వంటి వాతావరణ సవాళ్లను తట్టుకునేలా పరిశోధనలు మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భారతీయ వాతావరణానికి అనువైన హైబ్రిడ్ విత్తనాలను అభివృద్ధి చేసి, ఐసీఏఆర్ ప్రశంసలు పొందిన 'గౌర్మెట్ పాప్‌కార్నికా' సంస్థను అభినందించారు. ఈ సంస్థ 8 రాష్ట్రాల్లోని 17,500 మందికి పైగా రైతులతో 39,500 ఎకరాల్లో సాగు చేస్తూ, గతంలో అర్జెంటీనా, బ్రెజిల్‌లకు వెళ్లే ఆదాయంలో 70 శాతం నేరుగా మన భారతీయ రైతులకు దక్కేలా చేస్తోందని, తద్వారా 100 మిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేస్తోందని కొనియాడారు. అరకు కాఫీ లాగే ఈ పాప్‌కార్న్ కూడా ప్రపంచ స్థాయి బ్రాండ్‌గా ఎదగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ ప్రక్రియ ద్వారా ఉత్పత్తులకు విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలిగి సంపద సృష్టికి ఆస్కారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మన వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయాలన్నదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని సీఎం స్పష్టం చేశారు. గార్మె పాప్ కార్న్ సంస్థ భారత నేలపైనే దేశీయంగా జన్యుమార్పిడి జరగని విత్తనాలను రైతులతో కలిసి ఉత్పత్తి చేస్తోంది. మన నూజివీడు గడ్డ నుంచే పండే పాప్ కార్న్ మొక్కజొన్న దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలతో పాటు ఇతర దేశాలకూ ఎగుమతి అవుతుంది. గార్మె పాప్ కార్న్ దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ఉత్పత్తి సంస్థగా అవతరించింది. ఇప్పటి వరకూ మనం కొనుగోలు చేసిన పాప్ కార్న్‌పై పెద్ద ఎత్తున బ్రెజిల్ సహా ఇతర దేశాలకు వెళ్లింది. ఇక నుంచి మన దేశంలోనే ఈ సంపద ఉంటుంది. భవిష్యత్తు కూడా మారుతుంది. దేశం అంతా నదుల అనుసంధానం జరిగి నీటి సద్వినియోగం జరగాలన్నది ఎన్డీఏ ప్రభుత్వ ఆలోచన. గోదావరి- కృష్ణా, తుంగభద్ర, పెన్నా- కావేరీ నదులను అనుసంధానించటం ద్వారా 4 రాష్ట్రాల్లో సమస్య పరిష్కారం అవుతుంది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్, రాష్ట్ర సమాచార శాఖ, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు, గోర్మే పాప్‌కార్నికా సంస్థ ప్రతినిధులు వెంకటేశ్వర బాబు, మహీధర్ రెడ్డి, యుగంధర్, ప్రిఫర్డ్ పాప్ కార్న్ సీఈఓ నార్మ్ కూర్గ్, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాప్ కార్న్ ఉత్పత్తిలో విశేష సేవలందించిన రైతులను ఉప రాష్ట్రపతి ఘనంగా సన్మానించగా, అతిధులను దుశ్శాలువా, కొండపల్లి బొమ్మలతో గోర్మే పాప్‌కార్నికా సంస్థ ప్రతినిధులు సన్మానించారు.

# ప్రజల ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం దృష్టి సారించాలి



ఆగష్టు 24,గుడివాడ: దేశంలో గ్రామీణ ప్రజల ఆర్థిక పరిస్థితి మందగమనంలో సాగుతోందని ఎన్ఆర్ఈసీఎస్ఎస్ సర్వే నివేదిక విశ్లేషించి ప్రకటించడం విచారకరమని గుడివాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డాది రాజేష్ అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు.గత రెండేళ్లుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బీజేపీ--టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా పెరిగాయని విమర్శించారు. వ్యవసాయ పనులు తగ్గడంతో రైతులు, వ్యవసాయ కూలీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో వ్యాపారం మందగించడంతో చిన్న, మధ్య తరహా దుకాణాల యజమానులు, వ్యాపారులు కూడా ఆదాయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాజేష్ తెలిపారు. 2024లో సర్వే ప్రారంభమైన నాటి నుంచి దాదాపు 20 శాతం మంది ప్రజల ఆదాయం తగ్గినట్లు నివేదికలో వెల్లడించడం ఆందోళన కలిగించే అంశమన్నారు.ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచకుండా కేవలం రాజకీయ ప్రకటనలకే పరిమితం కావడం సరికాదని, పేద, మధ్యతరగతి ప్రజలను ఆర్థిక ఇబ్బందుల నుంచి కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలవకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురయ్యే అవకాశం ఉందని వడ్డాది రాజేష్ హెచ్చరించారు.

# యువతే దేశ భవిష్యత్‌కు కీలకం

మంగళవారం ఉదయం నుంచే ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ప్రధాని మోదీ, ఏపీ ముఖ్యమంత్రి.. దేశ, రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలపై చర్చ నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మంత్రి నారా లోకేశ్ ఎన్నో వ్యయప్రయాసలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిపై చర్చ ఉంటుందన్నారు. యువత ఉద్యోగాలకు సంబంధించి ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. సీఎం చంద్రబాబు ముందు చూపుతో తీసుకొచ్చిన కంప్యూటర్ వలనే ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. మాటామంతి కార్యక్రమంలో బహిరంగంగా మాట్లాడలేని వారికి ఫోన్ నంబర్, మెయిల్ ఐడి ద్వారా తనతో చర్చించవచ్చని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.

# మహిళలకు తమిళ సీఎం విజయ్ వరాలు

సందర్భంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించనున్నట్లు సీఎం విజయ్ ప్రకటించారు. 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' పథకం కింద దీనిని అమలు చేయనున్నట్లు సీఎం విజయ్ పేర్కొన్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు నేరుగా జమ అయ్యేలా పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ ఉచిత ఎల్‌పీజీ సిలిండర్ల పథకాన్ని వచ్చే ఏడాది పొంగల్ పండుగ నుంచి అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ పథకం కింద సుమారు 1.30 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూర నుంది. అలాగే రాష్ట్ర ఖజానాపై ఏడాదికి సుమారు రూ.4,000 కోట్ల వ్యయం పడనుంది. మహిళ లు, ట్రాన్స్‌జెండర్ల కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని మరింత విస్తరిస్తూ 'వెట్రి పయన తిట్టం' పథకాన్నీ సీఎం విజయ్ ప్రకటిం చారు. ఈ పథకం ద్వారా ట్రాన్స్ జెండర్లకు ఉచిత బస్సు ప్రయా ణాన్ని ప్రకటించడంతో పాటు మహిళల కోసం దీని పరిధిని విస్తరించారు. ఇకపై ఎక్స్‌ప్రెస్, లిమిటెడ్ స్టాప్ సర్వీస్, డీలక్స్ సర్వీ సుల బస్సుల్లోనూ మహిళ

# హర్యానాలో దిగ్భ్రాంతికర ఘటన

నుంచి బయటకు వచ్చిన పేగులను విమల ఒక సంచిలో పెడుతోంది. ఇంటి యజమానిని చూడగానే ఆ మహిళ భయాందోళనకు గురైంది. వెంటనే టెర్రస్ పై నుంచి కిందకు దూకేసింది. గాయపడిన నిందితురాలిని ఆసుపత్రిలో చేర్చారు. ప్రస్తుతం ఆమెకు చికిత్స జరుగుతోంది. పోలీసులు ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. పదునైన ఆయుధాలతో రాజేష్ పొట్టను సుమారు 35 సెంటీమీటర్ల మేర కోసి, లోతైన గాయాలు చేసినట్లు పోస్ట్‌మార్టంలో తెలిసింది. ఘటనా స్థలం నుంచి మూడు కత్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# పులివెందుల తాగునీటి పథకానికి పునరుజ్జీవం

నిర్మాణ పనులు త్వరతగతిన పూర్తి చేసేందుకు్ కళ్యాణ్ పత్యేక శ్రద్ధతో చర్యలు చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పనులను తిరిగిగాడిలోపెట్టి వేగవంతంగా పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షిస్తు న్నారు. దాదాపు రూ. 426 కోట్ల విలువైన 96 శాతం పనులు పూర్తి చేసి నిబద్ధత చాటుకున్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణంఏడు మండలాల పరిధిలో ఐదున్నర లక్షల మంది ప్రజల దాహార్తి తీర్చే లక్ష్యంతో రూ. 480 కోట్ల అంచనా వ్యయంతో జల్ జీవన్ మిషన్ కింద ప్రారంభమైన పులివెందుల మెగా వాటర్ గ్రిడ్ పథకం పనులుగత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. కేంద్ర ప్రభు త్వం నుంచి నిధులు సమృద్ధిగా ఉన్నప్పటికీ పనులను ముందుకు తీసుకువెళ్లే అంశంలో శ్రద్ధ చూపలేదు. చేపట్టిన పనుల్లో కూడా నాణ్యత లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జల్ జీవన్ మిషన్ పనుల మీద జరిగిన తొలి సమీక్షలోనే పవన్ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పథకాలను సైతం ప్రాధాన్య క్రమంలో ముందుకు తీసుకువెళ్లాలని అధికారులకు సూచించారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి జల్ జీవన్ మిషన్ గడువు కూడా పూర్తి కావడంతో, కేంద్రం వద్ద ఉన్న మిగులు నిధులు ఖర్చు చేసేందుకు వీలు లేకుండా పోయింది. ఉప ముఖ్యమంత్రివర్యులు, కూటమి నాయకులు చేసిన ప్రయత్నాల ఫలంగా జల్ జీవన్ మిషన్‌ను మరో 4 ఏళ్ల పాటు పొడిగించేందుకు కేంద్రం అంగీకారం తెలపడంతో పులివెందుల మెగా తాగునీటి సరఫరా పథకం తిరిగి ఊపిరి పోసుకుంది. అప్పటి నుంచి కళ్యాణ్ ప్రత్యేక చొరవతో దాదాపు రూ. 280 కోట్లు ఒక్క పులివెందుల పథకానికే కేటాయించి వేగంగా పనులు చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో అరకొర పైప్‌లైన్లు వేయడం మినహా పెద్దగా పనులేమీ పూర్తి కాలేదు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 96 శాతం పనులు పూర్తి చేశారు. అందులో పులివెందుల,సింహాద్రిపురం మండలాలకు ఇప్పటికే ఈ పథకం ద్వారా తాగునీరు అందుతోంది. పులివెందుల పట్టణానికి సంబంధించిన పనులు కూడా 100 శాతం పూర్తయ్యాయి. లింగాల మండలం పరిధిలో 27 ఆవాసాలకు గాను 24 ఆవాసాలకు త్వరలో తాగునీరు అందుతోంది. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులో కీలకమైన ఇంటేక్ వెల్ పునరుద్ధరణ పనులు పూర్తి కాగా, 65 మిలియన్ లీటర్ల నీటి శుద్ధి ప్లాంట్లు కూడా అందుబాటులోకి వచ్చాయి.

# ప్రైవేట్ సంస్థలకు ఇస్రోలో స్థానం

నిపుణుల కృషితో ఇస్రో ఆరు దశాబ్దాలుగా అభివృద్ధి చేసుకున్న సామర్థ్యాలను, మౌలిక వసతులను ప్రైవేట్ రంగానికి అప్పగించడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రైవేట్ అంతరిక్ష సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ప్రపంచ స్థాయి ప్రతిభను భారత్‌కు ఆకర్షించేలా బలమైన అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను నిర్మించాలని పిలుపునిచ్చారు. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.

# యాడికిలో 'నిఘా నేత్రాలు' మూత

## - పెచ్చుమీరుతున్న దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు



ఇటీవల యాడికి లో మిస్సయిన మహిళలు




యాడికి ఆగస్టు 24 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు షోపీస్‌లుగా మారాయి. నేరాల నియంత్రణలో అత్యంత కీలక పాత్ర పోషించాల్సిన ఈ 'నిఘా నేత్రాలు' అధికారుల సరైన పర్యవేక్షణ, నిర్వహణ లోపం కారణంగా నెలల తరబడి మూలనపడ్డాయి. గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు, స్థానిక దాతల ఉదార స్వభావంతో మండల కేంద్రంలోని మెయిన్ రోడ్, ముఖ్యమైన కూడళ్ల వద్ద లక్షలాది రూపాయల వ్యయంతో వీటిని ఏర్పాటు చేశారు. అయితే, ఏర్పాటు చేసిన కొద్ది రోజులకే వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దొంగలకు పండగ.. పోలీసులకు సవాల్: పట్టణంలో ప్రధాన రోడ్లపై ఉన్న దాదాపు అన్ని కెమెరాలు ప్రస్తుతం పని చేయడం లేదు. ఈ విషయాన్ని పసిగట్టిన దొంగలు విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారు. ఇటీవల మండల కేంద్రంలో వరస బైక్ దొంగతనాలు, తాళం వేసి ఉన్న ఇళ్లలో డబ్బు దొంగతనాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. పగలు, రాత్రి అనే తేడా లేకుండా దొంగలు హల్చల్ చేస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. కనీసం పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని కెమెరాలు కూడా సరిగ్గా పని చేయకపోవడం పోలీసుల పనితీరుపై అనుమానాలను రేకెత్తిస్తోంది. మిస్సింగ్ కేసుల్లో నిలిచిన దర్యాప్తు: కేవలం దొంగతనాలే కాకుండా, ఇటీవల కాలంలో జరిగిన కొంతమంది మహిళల మిస్సింగ్ కేసుల్లో కూడా పోలీసులకు ఎటువంటి ఆధారాలు లభించడం లేదు. వారు ఎటు వెళ్లారు? ఎవరు తీసుకెళ్లారు? అనే విషయాలను తెలుసుకోవడానికి సీసీ ఫుటేజ్ అత్యంత కీలకం. కానీ, కీలకమైన ప్రదేశాల్లోని కెమెరాలు పని చేయకపోవడం వల్ల దర్యాప్తు పూర్తిగా స్తంభించిపోయిందని, బాధితుల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న 'క్లూ' కూడా దొరక్కపోవడంతో కేసులు మిస్టరీగా మారుతున్నాయి. పోలీసుల నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు: ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో, ప్రజా భద్రతను పట్టించుకోవడంలో స్థానిక పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ప్రజలు మండిపడుతున్నారు. కెమెరాలు పాడైతే వెంటనే రిపేర్ చేయించి, పని చేసేలా చూడాల్సిన కనీస బాధ్యత కూడా పోలీసులు మర్చిపోయారని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల రక్షణ కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థను ఇలా నిర్లక్ష్యం చేయడం వల్ల నేరస్తులకు మరింత బలం చేకూరుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే చర్యలు తీసుకోవాలి: దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థను పునరుద్ధరించడానికి పోలీసులు తక్షణమే స్పందించాలి అని ప్రజల కోరుతున్నారు. పని చేయని కెమెరాలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన వాటిని బాగు చేయించాలి. 24 గంటలు పనిచేసేలా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. అప్పుడే నేరాలను అరికట్టడానికి, పెండింగ్ కేసులను ఛేదించడానికి వీలవుతుందని యాడికి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం వీడి, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి

## - చింతూరులో ఏఎస్పీ, ఏపీవోలకు వినతిపత్రం




చింతూరు, ఆగస్టు 24, నేటి శుభోదయ : రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరుతూ ఏపీయూడబ్ల్యుజే ఆధ్వర్యంలో సోమవారం చింతూరు ఏఎస్పి బొడ్డు హేమంత్, ఐటిడిఏ ఏపీవో రామతులసికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు మాసినేని చంద్రశేఖర్ మాట్లాడుతూ మైనింగ్ మాఫియా ఆగడాలపై నిజాలు నిర్భయంగా రాసే జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయని, విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండల విశాలాంధ్ర విలేఖరి గోవిందు పై దాడి ఘటనే దీనికి నిదర్శనమని అన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని, దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ అధ్యక్షుడు ఎండి షౌఖత్ అలీ, కార్యదర్శి నీలపు రాజేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మసకపల్లి సత్తిబాబు, బెజ్జంకి శ్రీనివాసచారి, బెజ్జంకి ఈశ్వర చారి, యూనియన్ సభ్యులు బెజవాడ నాగేంద్ర కుమార్, బేడే సతీష్, షేక్ రియాజ్, కొడమంచిలి జీవన్ కుమార్, కాక సీతారామయ్య, షేక్ ఖాదర్, తమ్మినేడి రామారావు, గెడ్డం సురేష్ కుమార్ చౌదరి, రాజు, గెడ్డం వెంకటేశ్వర్లు, నెల్లూరి రమేష్, షేక్ బాష, మాడి ముత్యాలరావు, బొర్రా రామారావు, పిడియాల మోహనరావు, వెంకన్న పాల్గొన్నారు.

# "లవ్ జిహాదీ సాధిక్ ను కఠినంగా శిక్షించాలి

## - నూకరాజు కుటుంబానికి న్యాయం చేయాలి పోలీసులు సకాలంలో స్పందించలేదు లవ్ జిహాదీ బాధితులకు బిజెపి అండగా ఉంటుంది పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందజేసిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి"

తాడేపల్లిగూడెం ఆగస్టు 24 (నేటి- శుభోదయ)::: కాకినాడకు చెందిన పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు కారకుడైన లవ్ జిహాదీ సాధిక్ ఖాన్ ను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి సత్వర న్యాయం చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ జనతా భారతి ఆధ్వర్యంలో సోమవారం తాడేపల్లిగూడెం పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట బిజెపి అనుబంధ సంఘాల నాయకులు ముఖ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రైఫిల్ షూటింగ్ శిక్షకుడిగా ఉన్న సాదిక్ ఖాన్ పంచాయతీరాజ్ ఏఇ నూకరాజు మనుమడుకి శిక్షణ ఇస్తూ వారి కుటుంబంతో పరిచయం పెంచుకొని వారి అల్లుడిని హత్య చేసి,కుమార్తె ను మానసికంగా ఆస్తులను తనపేరిట రిజిస్టర్ చేయించుకొని హింసిస్తూ ఇస్లాం మతంలోకి మారాలని తీవ్ర ఒత్తిడి తెస్తూ ఆమె ప్రైవేట్ ఫోటోలను సామాజిక మధ్యమాలలో వైరల్ చేస్తానని, వారి కుటుంబం పరువు తీస్తానని బెదిరించడం తో పోలీసులను అశ్రయించారన్నారు. వారు స్పందించలేద న్నారు. సాధిక్ ఖాన్ వత్తిడి, వేధింపులు మరింత ఎక్కువ కావడంతో రాజమండ్రి గోదావరిలో దూకి ఆత్మ హత్యకు పాల్పడ్డారని, ఈత వచ్చిన పదేళ్ల మనుమడు ఒడ్డుకు వచ్చి సాధిక్ ఖాన్ వేధింపులు, తమ తండ్రిని హత్యచేసిన విషయం, వేధింపులతో తమ తల్లి తాత, అమ్మమ్మ లు గోదావరిలో దూకి ఆత్మహత్య కు పాల్పడిన విషయాలను అందరికి తెలియజేయడం తో ఈ దారుణం వెలుగులోకి వచ్చిందన్నారు. నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు, వారి అల్లుడు హత్యకు కారకుడైన సాధిక్ ఖాన్ ను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి సత్వరం కఠినంగా శిక్షించాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిజెపి జిల్లా మీడియా కో ఇన్చార్జి నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ లవ్ జిహాదీలు హిందూ మహిళల తోపాటు సమాజాన్ని వంచిస్తున్నారని, హత్యలకు, హింసకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సాధిక్ అహ్మద్ ఖాన్ అనే వ్యక్తి కాకినాడకు చెందిన పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబాన్ని దారుణంగా వేధించాడని, వారి ఆత్మహత్యకు కారణమయ్యేడని పేర్కొన్నారు. ఇటువంటి జిహాదీలు పట్ల మహిళలు సమాజం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కిరాతకుడి కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. బిజెపిజ కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి గట్టెం మాణిక్యాలరావు మాట్లాడుతూ సాదిక్ ఖాన్ దారుణానికి ఏఈ నూకరాజు కుటుంబం బలి కావడం పట్ల తీవ్ర ఆందోళన చేశారు. ప్రజలంతా ఇటువంటి కిరాతకులు పట్ల లవ్ జిహాదీలు పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను మాట్లాడుతూ సమాజంలో హిందూ స్త్రీలకు లవ్జిహాదీలు పెనుముప్పుగా పరిణమించారన్నారు. వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లవ్ జిహాదీలు హిందూ పేర్లను పెట్టుకొని హిందూ మహిళలను వంచించి మభ్యపెట్టి హత్యలకు దారుణాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కఠినంగా శిక్షించేందుకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని ఇటువంటి వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలని ఆయన కోరారు. మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు గోకా మహాలక్ష్మి మాట్లాడుతూ లవ్ జిహాద్ మహిళలు వంచించి హింసపూరిత చేస్తున్నాడు జాగ్రత్త వహించాలని కోరారు. నూకరాజు కుటుంబానికి మరియు నూకరాజు అల్లుడని హత్యకు బాధ్యుడైన లవ్



జిహాదీ సాదిక్ ఖాన్ ని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం స్వీకరించిన పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి శ్రీనివాస్ మాట్లాడుతూ లవ్ జిహాద్ తో పాటు సంఘ వ్యతిరేక శక్తులను అరికట్టేందుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సమాజంలో అశాంతికి పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ మాజీ సభ్యులు కోట రాంబాబు, రాష్ట్ర కౌన్సిల్ మాజీ కసిరెడ్డి నాగదుర్గ,మహిళా మోర్చాజిల్లా ఉపాధ్యక్షురాలు తాడాల సూర్యకుమారి, మహిళా మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి సన్నిధి లక్ష్మీదుర్గ, చెరుకూరి గంగాధర్,మహిళమోర్చ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకట లక్ష్మి, ఓబిసి కార్యవర్గ సభ్యులు మారిశెట్టి నరసింహ మూర్తి ,ముత్యాలమ్మ వారి ఆలయం ట్రస్ట్ సభ్యులు రామగాని సత్యనారాయణ, అధ్యక్షులు కంచర్ల రాజా, ప్రధాన కార్యదర్శి గోకా వర్ధన్,తామరాడ చిన్నా, గంట వెంకట లక్ష్మి,పట్టణ మాజీ ప్రధాన ,ముత్యాలమ్మ వారి ఆలయం ట్రస్ట్ సభ్యులు రామగాని కార్యదర్శి పాటే నాగేశ్వరరావు, నవీన్ కుమార్, వర్ధినీడి వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా గన్నవరం ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



గన్నవరం, ఆగస్టు 24 నేటి శుభోదయ : ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సోమవారం ఉదయం గుడివాడ డివిజన్ గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఉపరాష్ట్రపతికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికారు. ముందుగా గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి నారా లోకేష్‌ను ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావ్, కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమారరాజా, ఎమ్మెల్సీ లు పంచుమర్తి అనురాధ, కలిశారు. అనంతరం మంత్రి లోకేష్ ఎమ్మెల్యేలతో కొద్దిసేపు ముచ్చటించారు. ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌ను ఎమ్మెల్యేలు కలిసి అభివాదం చేశారు. పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఉపరాష్ట్రపతి స్వాగత కార్యక్రమంతో ఎయిర్‌పోర్టు ప్రాంగణం సందడిగా మారింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పరస్పరం పలకరించుకుంటూ ఉత్సాహంగా కనిపించారు. ఘన స్వాగతం పలికారు. ముందుగా గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి నారా లోకేష్‌ను ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావ్, కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమారరాజా, ఎమ్మెల్సీ లు పంచుమర్తి అనురాధ, ఆలపాటి రాజా లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రి లోకేష్ ఎమ్మెల్యేలతో కొద్దిసేపు ముచ్చటించారు. ప్రత్యేక విమానంలో యార్లగడ్డ వెంకట్రావ్, కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమారరాజా, ఎమ్మెల్సీ లు పంచుమరిగన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌ను ఈ స్వాగత కార్యక్రమంలో మంత్రి పార్థసారథితో ఎమ్మెల్యే లు గన్నవరం ఎయిర్‌పోర్టులో స్వాగత కార్యక్రమం అనంతరం భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ రోడ్డు మార్గంలో ఏలూరు జిల్లా ముసునూరు బయలుదేరి వెళ్లారు.

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

## అనూహ్య స్పందనతో కిక్కిరిసిన వైద్య శిబిరం





యాడికి ఆగస్టు 24 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలోని కోన రోడ్డు నందుగల శ్రీ వివేకానంద హై స్కూల్‌లో 'మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్' ఆధ్వర్యంలో, అనంతపురం కిమ్స్ సవేరా హాస్పిటల్ సౌజన్యంతో ఈరోజు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ.. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ద్వారా నిరంతరం అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజ హితమే ధ్యేయంగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం, దిక్కులేని అనాథ శవాలకు అంత్యక్రియలు జరిపించడం, మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం, పేద ప్రజలకు, అత్యవసర పరిస్థితిలో ఉన్నవారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం వంటి సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. అంతేకాకుండా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ వైద్య సహాయం అవసరమైన వారికి దాతల సహకారంతో ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్నామని వెల్లడించారు. ఆ సేవా నిరతిలో భాగంగానే ఈరోజు ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. శిబిరంలో భాగంగా రోగులకు బిపి, షుగర్ పరీక్షలతో పాటు గుండె, సమస్యలు ఉన్నట్లు గుర్తించిన నలుగురిని, అలాగే కంటి వైద్య సేవలు అందించారు. అలాగే ఈ కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, చందగాని ధ్రువ నారాయణ, చింతా నరసింహ, కావలి సుధాకర్, గాంధీజీ స్కూల్ రామమోహన్, సాకరే శంకరప్ప, హరీష్ భాయ్, సాకరే శ్రీనివాసులు మరియు గ్రామ ప్రముఖులు, స్వచ్ఛంద సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు సంఘం జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మృతికి సంతాపం



ఏలూరు ఆగస్టు 24, నేటి శుభోదయ : అఖిల భారత రైతు సంఘం జాతీయ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన సారంపల్లి మల్లారెడ్డి (88) మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయా ప్రజాసంఘాల నాయకులు మల్లారెడ్డి చిత్రపటానికి పూలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సంతాప కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి, జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక రైతాంగం ఉద్యమాలకు సారంపల్లి మల్లారెడ్డి నాయకత్వం వహించారని గుర్తు చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, మద్దతు ధరలు, విత్తనాలు, వ్యవసాయ రంగంపై సమగ్ర అధ్యయనం చేసి అనేక పుస్తకాలు కూడా మల్లారెడ్డి రచించారని చెప్పారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షులుగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఆయన పని చేశారన్నారు. మల్లారెడ్డి మృతి రైతు ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, ఆ విధానాలకు వ్యతిరేకంగా రైతు ఉద్యమాలు సాగించడమే మల్లారెడ్డి కి నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోన శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు వీరవల్లి భాస్కరరావు, మరియు వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, కేవీపీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్సీ రమాదేవి



అనంతపురం ,ఆగస్టు 24 నేటి శుభోదయ ఇటీవల నూతన శాసనమండలి సభ్యురాలు (ఎమ్మెల్సీ) గా ఎన్నికైన దలవాయి రమాదేవి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో గౌరవ జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా అభివృద్ధికి సంబంధించి పలుఅంశాలపై చర్చించారు. జిల్లా ను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు సమన్వయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను ప్రత్యేక దృష్టి పెట్టి గడువులోగా పరిష్కరించాలి నిర్లక్ష్యం ఉండరాదు.





అనంతపురం బ్యూరో ఆగస్టు 24 : నేటి శుభోదయ అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా.. ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, మల్లికార్జున రెడ్డి, కిరణ్మయి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 500 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. అందులో రెవెన్యూ క్లినిక్ కు సంబంధించి 236 అర్జీలు, ఇతర అర్జీలు 264 రావడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలను ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ఆర్జీలను అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు ప్రతిరోజు అర్జీలపై శ్రద్ధ పెట్టి అర్జీల పరిష్కారంపై ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని ఆదేశించారు. అర్జీలను ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా పరిష్కరించడం చేయాలని, క్షుణ్ణంగా పరిశీలించి వాటికి సత్వరమే పరిష్కారం చూపించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం చూపించరాదని ఆదేశించారు.ఐవిఆర్ఎస్ ఫీడ్బ్యాక్ కు సంబంధించి పాజిటివ్ పబ్లిక్ పర్ఫెక్షన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, వ్యతిరేకతను తగ్గించాలని ఆదేశించారు. ఏపీఎస్ఆర్టీసీ పరిధిలో ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ లో మరింత పురోగతి తీసుకురావాలన్నారు. ఉరవకొండ, బుక్కరాయసముద్రం, తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అన్నక్యాంటీన్లను ప్రతిరోజు ఉదయం ఎనిమిది నుంచి తొమ్మిది గంటలలోపు ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు తనిఖీ చేసేలా వారికి తెలియజేయాలని డిపిఓని ఆదేశించారు. డ్వామా పరిధిలో విబిజి రామ్ జీ కింద గుంతలేని రహదారులను ఏర్పాటు చేసేందుకు పైలట్ గ్రామాలుగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున గ్రామాలను ఎంపిక చేసి అక్కడ గుంతలను పూడ్చే పనుల కోసం ప్రతిపాదనలు పంపి మంజూరులు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఆయా పీహెచ్సీలు, సిహెచ్ లలో డాక్టర్లు సమయానికి అందుబాటులో ఉండడం లేదని, ఆయాచోట్ల ఏ సమయంలో డాక్టర్లు అందుబాటులో ఉంటారనే సమయాలను తెలిపేలా బోర్డులు ఉండాలన్నారు. ప్రతిరోజు స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాలలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని, ఈ విషయమై గ్రామాల్లో టామ్ టామ్ వేయించాలని, ప్రజలకు తెలియజేయాలని జి.ఎస్.డబ్ల్యు.ఎస్ జిల్లా అధికారిని ఆదేశించారు. సచివాలయ ఉద్యోగులు సచివాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని, మధ్యాహ్న సమయంలో సచివాలయాలను మండల స్థాయి అధికారులు తనిఖీలు చేయాలని, అక్కడ ఉద్యోగుల అందుబాటులో లేకపోతే చర్యలు తీసుకోవాలన్నారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ మరింత పెంచేలా ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిటిసి వీర్రాజు, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, డిపిఓ నాగరాజునాయుడు, డిఆర్డీఏ పిడి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, పశు సంవర్ధక శాఖ జెడి ప్రేమ్చంద్, ఏపిఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, ఎల్డిఎం మారుతి శ్రీనివాసులు, జిఎస్డబ్ల్యూఎస్ జిల్లా అధికారి నాసరరెడ్డి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, సెక్షన్ సూపరింటెండెంట్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.లి

## మార్కెట్ యార్డ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించండి





అనంతపురం బ్యూరో ఆగస్టు 24 నేటి శుభోదయ :ప్రతి శనివారం, ఆదివారం మార్కెట్యార్డ్కు వచ్చే గొర్రెలు, పశువులను షెడ్ సమీపంలోని పైపులకు కట్టడం వల్ల పైపులు తరచూ దెబ్బతింటున్నాయి. ప్రతి వారం ఒక పైపు విరిగిపోతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, అవసరమైన ప్రదేశాల్లో కాంక్రీట్ పనులు చేపట్టి శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి స్పష్టం చేశారు. అనంతపురం నగర సమీపంలో ఉన్న మార్కెట్ యార్డ్ ను చైర్ పర్సన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షం కారణంగా నీరు నిలిచిన ప్రాంతాలను పరిశీలించి, అక్కడ వెంటనే శుభ్రత పనులు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి చైర్ పర్సన్ బల్లా పల్లవి సూచించారు. అనంతరం గత ప్రభుత్వ హయాంలో మార్కెట్ యార్డ్ లో నిలిచిపోయిన షాపుల నిర్మాణ పనులను చైర్ పర్సన్ బల్లా పల్లవి పరిశీలించారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధి, వ్యాపారుల సౌకర్యార్థం పనులను త్వరితగతిన పూర్తిచేసేలా సంబంధిత అధికారులకు ఆమె సూచించారు.

# గార్లదిన్నె బస్టాండ్‌లో నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ

అనంత పురం బ్యూరో ఆగస్టు 24 నేటి శుభోదయ: అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలంలోని బస్టాండ్ ఆవరణంలో కీర్తిశేషులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు.తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత నందమూరి తారక రామారావు సినీ రంగంలో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఆయన, రాజకీయ రంగంలోకి ప్రవేశించి “తెలుగు వారి ఆత్మగౌరవం” నినాదంతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారున్నారు. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక ప్రజా సంక్షేమ



కార్యక్రమాలను అమలు చేశారు. ఆయన సేవలు, ఆశయాలు, సిద్ధాంతాలు నేటికీ తరతరాలకు స్ఫూర్తిదాయకం.ఎన్టీఆర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేయడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు



,పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి , ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటి మడుగు కేశవరెడ్డి టీడీపీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి ఆలం నర్సానాయుడు మండల కన్వీనర్ పండు , కృష్ణారెడ్డి స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యం



నంద్యాల, ఆగష్టు 24, నేటి శుభోదయ : ఎక్కువ రోగాలు కలుషిత నీటివల్లే వస్తున్నాయని, వాటి నివారణకు, ప్రజల ఆరోగ్యం కోసం ప్రజలకు సురక్షితమైన, స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో నంద్యాల ఎంపీ నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్లు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తీర్చేందుకు నంద్యాల ఎంపీడీఓ రూరల్ తహసీల్దార్ శ్రీవాణి, పసురపాడు టీడీపీ నాయకులు, మాజీ సర్పంచ్ ఆళ్లగడ్డ పుండరీకాక్ష రెడ్డి, ఆళ్లగడ్డ తులశీశ్వరరెడ్డి, గుంతనాల గ్రామ మాజీ సర్పంచ్ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏఈ నూకరాజు కుటుంబానికి న్యాయం చేయాలి





యాడికి ఆగస్టు 24 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : కాకినాడకు చెందిన ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు కారణమైన సాదిక్ ఖాన్ ను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని బిజెపి యాడికి మండల అధ్యక్షుడు పొట్టే గంగాధర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.వైఎస్సార్సీపీ నాయకుడి సిఫార్సుతో ఇంటర్నేషనల్ స్కూల్లో రైఫిల్ షూటింగ్ శిక్షకుడిగా చేరిన సాదిక్ ఖాన్ వేధింపులు, మోసం వల్లే నూకరాజు కుటుంబం ఆత్మహత్య చేసుకుందని ఆరోపించారు. బాధితులు పోలీస్ స్టేషన్లకు వచ్చినప్పుడు కౌన్సెలింగ్ పేరుతో కేసు నమోదు చేయకుండా పంపించివేయడం వల్లే ఇటువంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని విమర్శించారు. ఇటువంటి కేసులను పోలీసులు కేవలం ప్రేమ లేదా ఆర్థిక అంశంగా చూడకుండా సమగ్రంగా విచారించాలని కోరారు.రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ఇటువంటి ఘటనలపై డీజీపీ, హోం మంత్రి తక్షణమే స్పందించాలని, నిందితుడితో పాటు అతనికి సహకరించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఉపాధ్యక్షులు ఎమ్. రామకృష్ణ, యువ మోర్చా అధ్యక్షుడు ఎన్. సాయిరాం, చేనేత సెల్ కన్వీనర్ రమణ, ఎస్టీ మోర్చా అధ్యక్షులు నల్లప్ప, ఓబీసీ మోర్చా అధ్యక్షులు జె. గిరి ప్రసాద్, ఉపాధ్యక్షులు జి. శంకర, సోషల్ మీడియా కన్వీనర్ పి. శంకర్, కోశాధికారి ఎ. యుగంధర్ తదితరులు పాల్గొన్నారు..

# రాయలసీమకు జల ద్రోహం పై వైఎస్ఆర్సిపి సమరభేరి మోగించండి.





అనంత పురం బ్యూరో ఆగస్టు 24 నేటి శుభోదయ రాయలసీమకు నీటిని సరఫరా చేయకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులతో కలసి పోతిరెడ్డి పాడు సందర్శించేందుకు వెళుతున్న వైఎస్ఆర్సిపి నేతలను అడ్డుకున్నారని ఇది సమంజసం కాదని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపు దుర్తి ప్రకాష్ రెడ్డి ప్రభుత్వంపై సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రైతు వ్యతిరేక విధానాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. శ్రీశైలం డ్యాం నుంచి పోతిరెడ్డిపాడు హేగ్యులేటర్ కు 854 అడుగులకు నీరు రాగానే విడుదల చేయవలసినటువంటి నీటిని విడుదల చేయకపోవడం,,తుంగభద్ర డ్యామ్ పూర్తిగా నిండిన కూడా రాయదుర్గం అనంతపురం జిల్లా రైతులకు నీటిని విడుదల చేయకపోవడం ఒకవైపు అక్కడ తుంగభద్ర డ్యామ్ నుంచి కర్ణాటక రైతులకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇక్కడ శ్రీశైలం డ్యాం నుంచి తెలంగాణ రైతులకు నీటిని విడుదల చేస్తున్నారు.దిగువకు నాగార్జున సాగర్ డ్యాంకు కోస్తా ప్రాంతా రైతులకు నీటిని విడుదల చేస్తున్నారు. ఎటు చూసినా గాని ,శ్రీశైలం డ్యాం నుంచి గాని టీబీ డ్యాం నుంచి గాని రాయలసీమ ప్రాంతానికి మాత్రం నీటిని విడుదల చేయడం లేదు అంటే ప్రభుత్వం చిత్తశుద్ధితో రాయలసీమకు రాయలసీమ రైతులకు వ్యతిరేకంగా పనిచేస్తోంది. వీరు ఎంతసేపు కూడా రాయలసీమలో ప్రాజెక్టులను కేవలం నిధులు పారించడానికి దోపిడీకి మాత్రమే ఉపయోగిస్తున్నారు. చంద్రబాబు నాయుడు ఆ రోజు నుంచి ఈరోజు వరకు కూడా కానీ రైతుకి అన్యాయం జరుగుతోంది. జగన్ హయాంలో 90 టీఎంసీల నీరు నిర్వహించిన తర్వాత దాదాపు రెండు పంటలకు నీటిని విడుదల చేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి ది.ఈరోజు 175 టీఎంసీలు నీరు శ్రీశైలం డ్యామ్ లో ఉంది అయినా కూడా ఎందుకు శ్రీశైలం డ్యామ్ నుంచి నీరు విడుదల చేయలేదు పంటలు వేసుకున్నటువంటి రైతుల పరిస్థితి ఏమిటి కనీసం ఒక్క పంట కైనా నీరు ఇవ్వమని న్యాయంగా అడుగుతున్నటువంటి కోరికను కూడా పట్టించుకోకుండా.పోతిరెడ్డిపాడు హేగ్యులేటర్ సందర్శనకు వెళ్ళనీయకుండా అడ్డుకున్నటువంటి దమనీయ వైఖరిని ఖచ్చితంగా రాయలసీమ ప్రాంత రైతులు గమనిస్తూ ఉన్నారు .రాజశేఖర్ రెడ్డి కానీ ,జగన్ కానీ రాయలసీమ రైతులు పట్ల ఉన్న ప్రేమ నిదర్శనం ఏమిటంటే ఇదే పోతిరెడ్డిపాడు హేగ్యులేటర్లను 44 వేల సామర్థ్యంతో రాజశేఖర్ రెడ్డి పెంచితే జగన్ దానిని 80 వేల క్యూసెక్కులతో సామర్థ్యంతో పెంచాలని తలపెట్టడం మనకు తెలిసిన విషయమే. ఆ విధంగా కెనాల్సు వైటింగ్ లైనింగ్ చేసే కార్యక్రమం కూడా చేశారు. ఈరోజు చంద్రబాబు నాయుడు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అనేది ఒక పనికిమాలిన ప్రాజెక్ట్ అని మంత్రి నిమ్మల రామానాయుడు తో మాట్లాడిస్తాడు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తిగా ఆపించిన ఘనత చంద్రబాబు నాయుడు ది సాక్ష్యం రేవంత్ రెడ్డి సభలో ఇచ్చినటువంటి ప్రసంగం కనుక ఈ విధంగా తెలుగుదేశం ప్రభుత్వం రాయలసీమ రైతులకు వ్యతిరేకంగా రాయలసీమ రైతులకు ద్రోహం చేస్తూ ఉన్నటువంటి వ్యవహారం ఈరోజు బట్టబయలు అవుతోంది .రాబోయే రోజుల్లో రైతులు తిరగబడే పరిస్థితి చూస్తారు ఈరోజు అంటారు సాకులు వెతుక్కుంటున్నారు..కరువు ఉంది కనీసం సిగ్గు ఉండక్కర్లేదా చంద్రబాబు నాయుడు మీరు ఇప్పటివరకు కూడా రైతు భరోసాలో గత సంవత్సరం సంబంధించి రాష్ట్ర గవర్నమెంట్ సంబంధించి 14 వేల బాకీ ఉన్నారు.. ఈ సంవత్సరమం సంబధించి 5 వేలు ఇచ్చినారు. దాదాపు 23 వేల రూపాయలు దాదపు 53 లక్షల మంది రైతన్నలకు ఒకొక రైతు కి 23 వేల రూపాయలు బాకీలు చెల్లించాలి.. రెండు సంవత్సరాల నుంచి పంట భీమా డబ్బులు చెల్లించలేదు.. భీమా సౌకర్యం లేదు సున్న వడ్డీ రాయితీ కూడా ఇవ్వటంలేదు గత ప్రభుత్వం లో ప్రీమియం జగన్ చెల్లించే వారు ఇప్పుడు అది కూడా లేదు అ ప్రీమియం కూడా రైతులు కట్టుకునే పరిస్థితి వచ్చింది..

# యాడికిలో ఘనంగా మొదలైన వినాయక చవితి ఉత్సవాలు





యాడికి ఆగస్టు 24 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు అప్పుడే వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీ సిద్ధి బుద్ధి వినాయకుని కళ్యాణోత్సవం సందర్భంగా ఒక మంచి ముహూర్తంలో 101 మంది ఆర్యవైశ్య మహిళలు అమ్మవారి శాలలో శాస్త్రోపవీతంగా పసుపు దంచడం, తలంబ్రాలు కలపడం, అక్షింతలు సిద్ధం చేయడం వంటి శుభ కార్యక్రమాలను ప్రారంభించారు. వేద పండితుడు బట్టు స్వామి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలన్నీ అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘం అధ్యక్షుడు రవితేజ మాట్లాడుతూ.. లోకకళ్యాణార్థం దాదాపు 5 లక్షల రూపాయల వ్యయంతో వినాయక చవితి సందర్భంగా శ్రీ సిద్ధి బుద్ధి వినాయకునికి కళ్యాణోత్సవంతో పాటు 7 రకాల హోమాది కార్యక్రమాలను వేద పండితులచే శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామివారి దయతో ఉత్సవాలన్నీ విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలతో పాటు కేదార్, సాయి, నితిన్, అర్జున్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సహకార సంఘాలు నిరంతరం రైతుసేవలో నిమగ్నం కావాలి ఎమ్మెల్యే బొలిశెట్టి"

తాడేపల్లిగూడెం ఆగస్టు 24 (నేటి- శుభోదయ) వ్యవసాయ సహకార సంఘాలు నిరంతరం రైతుల సేవలో నిమగ్నం కావాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం జిల్లా వ్యవసాయ సహకార సంఘాల అధికారులు, గ్రామీణ సహకార సంఘాల అధ్యక్ష,కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహకార సంఘాలు రైతులకు మరింత మేలు చేసే విధంగా పనిచేయాలని సూచించారు. రైతుల సాగు భూములకు పంటల బీమా తప్పనిసరిగా చేయించేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు ప్రభుత్వ పథకాల ద్వారా గరిష్ఠ ప్రయోజనం అందేలా చూడాలని ఆదేశించారు. కామన్ గుడ్ ఫండ్ నిధులను గ్రామాల అభివృద్ధికి సద్వినియోగం చేస్తూ ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాల్లో సహకార సంస్థలు భాగస్వాములు కావాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని, భారీ నిధులు కేటాయించి వ్యవసాయానికి అండదండలందించటమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సహకార సంఘాలు కృషి చేయాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రైతుల కోసం పోరాడిన మంచి కమ్యూనిస్టు సారంపల్లి మల్లారెడ్డి : బి వెంకట్ సంతాపం



ఖమ్మం, భద్రాచలం, ఆగస్టు 24, నేటి శుభోదయ : సి పి ఎం సీనియర్ నాయకులు, ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, వ్యవసాయ రంగంపై లోతైన అవగాహన కలిగిన మేధావి, సారంపల్లి మల్లారెడ్డి మృతి పట్ల వ్యవసాయ కార్మిక సంఘం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి. బి . వెంకట్ ప్రగాఢ సంతాపం తెలిపారు. మల్లారెడ్డి మరణం రైతాంగ, వ్యవసాయ కార్మిక, గ్రామీణ శ్రామిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటనీ ఆయన అన్నారు. వ్యవసాయ రంగంపై శాస్త్రీయ అవగాహనతో పాటు, గ్రామీణ ప్రజల జీవితాలతో మమేకమై పనిచేసిన మంచి కమ్యూనిస్టు గా మల్లారెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారని ఆయన పేర్కొన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, భూమిలేని పేదలు, గ్రామీణ శ్రమజీవుల సమస్యలను కేవలం అధ్యయనం చేయడమే కాకుండా, వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో ఆయన జీవితాంతం కృషి చేసినట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలో రైతు సంఘం నిర్మాణాన్ని బలోపేతం చేయడంలో, రైతాంగ సమస్యలను ప్రజా ఉద్యమాల కేంద్రంగా తీసుకురావడంలో మల్లారెడ్డి కీలక పాత్ర పోషించారని వెంకట్ అన్నారు. రైతు ఉద్యమాన్ని బలోపేతం చేయడమే కాకుండా, వ్యవసాయ రంగంపై అధ్యయనం చేసి, ఆ అనుభవాలను రచనల రూపంలో ప్రజా ఉద్యమానికి అందించిన మేధావి మల్లారెడ్డి అని వెంకట్ తన సంతాప సందేశం లో పేర్కొన్నారు. , ప్రజా ఉద్యమాల బలోపేతానికి ఆయన విశేషంగా కృషినట్లు తెలిపారు.

# కార్యాలయాల్లో ప్రతి ఉద్యోగి గౌరవానికి, భద్రతకు ప్రాధాన్యమివ్వాలి




తాడేపల్లిగూడెం, ఆగస్టు 24 కార్యాలయాల్లో ప్రతి ఉద్యోగి గౌరవానికి, భద్రతకు ప్రాధాన్యమివ్వాలని న్యాయవాది బిస్నా చంద్రన్ సూచించారు. ఏపీ నిట్ లోని ఉమెన్ గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై బోధన, బోధనేతర సిబ్బందికి సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయవాది బిస్నా చంద్రన్ మాట్లాడుతూ కార్యాలయాల్లో లైంగిక వేధింపులు మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా, ఆరోగ్యకరమైన పని వాతావరణానికి విఘాతం కలిగిస్తాయని తెలిపారు. మహిళలు, ఉద్యోగులు తమకు ఎదురయ్యే వేధింపులపై మౌనం వహించకుండా చట్టపరంగా అందుబాటులో ఉన్న మార్గాలను వినియోగించుకోవాలని సూచించారు. లైంగిక వేధింపుల నిరోధక చట్టం ప్రకారం కార్యాలయాల్లో సురక్షితమైన,గౌరవప్రదమన వాతావరణాన్ని కల్పించడం యాజమాన్యాల బాధ్యత అని తెలిపారు. వేధింపుల స్వభావం, ఫిర్యాదు చేసే విధానం, ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించిన నిబంధనలపై సిబ్బందికి అవగాహన ఉండాలన్నారు. బాధితులు తమ సమస్యలను వెల్లడించేందుకు భయపడాల్సిన అవసరం లేదని, ఫిర్యాదుదారుల గోప్యతను కాపాడుతూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే వ్యవస్థలు ఉన్నాయని చెప్పారు. పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రతి ఉద్యోగి చట్టంలోని నిబంధనలు, తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలని సూచించారు. కార్యాలయాల్లో పరస్పరం గౌరవించుకోవడం, వృత్తిపరమైన ప్రవర్తనను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన పని వాతావరణాన్ని నిర్మించవచ్చని బిస్నా చంద్రన్ వివరించారు. ఈ సమన్వయకర్తగా వ్యవహరించిన ఆచార్యులు డాక్టర్ ప్రత్యూష జయంతి మాట్లాడుతూ సిబ్బందిలో అవగాహన పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముందుగా బిస్నా చంద్రన్ బోధన, బోధనేతర సిబ్బంది సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్లు డాక్టర్ జి.రవి కిరణ్ శాస్త్రి, డాక్టర్ వి.సందీప్, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ హిమబిందు, పలువురు అసోసియేట్ డీన్లు, విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు.

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజా ధర్బార్ కు విశేష స్పందన

నంద్యాల, ఆగష్టు 24, నేటి శుభోదయ : నంద్యాల పట్టణం బొమ్మలసత్రం లోని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో సోమవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజా ధర్బార్ నిర్వహించారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోనీ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి తమ సమస్యలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి విన్నవించుకునేందుకు అధిక సంఖ్యలో నంద్యాల ఎంపీ ఆఫీస్ కు తరలిరావడంతో ఆఫీస్ అర్జీదారులతో కిటకిటలాడింది. ఎక్కువ రెవిన్యూ భూముల సమస్యలు వినతి పత్రం ద్వారా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఇవ్వగా ఆయా మండల తహసీల్దార్లకు పంపి త్వరగా పరిష్కరించాలని కోరారు. వివిధ శాఖల వినతులు కూడా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వారికి పంపారు. కొన్ని వినతులు ఫోన్ ద్వారా ఆయా శాఖల అధికారులకు వివరించి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు కూడా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రం ద్వారా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మీ సమస్య నా సమస్య గా భావించి మీ వినతి పత్రాలకు ఆయా శాఖల అధికారుల ద్వారా పరిష్కారం లో సోమవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజా ధర్బార్ నిర్వహించారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోనీ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి తమ సమస్యలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి విన్నవించుకునేందుకు అధిక సంఖ్యలో నంద్యాల ఎంపీ ఆఫీస్ కు తరలిరావడంతో ఆఫీస్ అర్జీదారులతో కిటకిటలాడింది. ఎక్కువ రెవిన్యూ భూముల సమస్యలు వినతి పత్రం ద్వారా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఇవ్వగా ఆయా మండల తహసీల్దార్లకు పంపి త్వరగా పరిష్కరించాలని కోరారు. వివిధ శాఖల వినతులు కూడా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వారికి



పంపారు. కొన్ని వినతులు ఫోన్ ద్వారా ఆయా శాఖల అధికారులకు వివరించి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు కూడా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రం ద్వారా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మీ సమస్య నా సమస్య గా భావించి మీ వినతి పత్రాలకు ఆయా శాఖల అధికారుల ద్వారా పరిష్కారం చూపుతాననిచూపుతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అర్జీదారులకు భరోసా ఇచ్చారు.

## ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలి. వియంసి కమిషనర్ ధ్యానచంద్ర




విజయవాడ, ఆగస్టు 24 (నేటి శుభోదయ): ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును బాధ్యతతో స్వీకరించి, క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. సోమవారం ఉదయం వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కమిషనర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాలను కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గతంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల పరిష్కార పురోగతిని శాఖాధిపతులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యకు మూల కారణాలను గుర్తించి పరిష్కారం చూపాలని సూచించారు. మున్సిపల్ సేవల కోసం అందుబాటులో ఉన్న "పురమిత్ర" యాప్‌లో నమోదవుతున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని కమిషనర్ సూచించారు. ఒక శాఖకు సంబంధించిన ఫిర్యాదును మరో శాఖకు బదిలీ చేస్తూ కాలయాపన చేయకుండా, అవసరమైన చోట శాఖల మధ్య సమన్వయం చేసుకుని సమస్యను పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 15 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో పట్టణ ప్రణాళిక శాఖకు సంబంధించి అక్రమ నిర్మాణాలు, రోడ్ల ఆక్రమణలకు సంబంధించిన 9 ఫిర్యాదులు, ఇంజనీరింగ్ శాఖకు 3, యూసిడి విభాగానికి 1, రెవెన్యూ శాఖకు 1, ఉద్యానవనం శాఖకు సంబంధించి 1 అందినట్లు కమిషనర్‌కు వివరించారు. ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు స్వయంగా పరిశీలించి, సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. తాత్కాలిక చర్యలతో సమస్యను ముగించకుండా, అదే సమస్య తిరిగి పునరావృతం కాకుండా అవసరమైన శాశ్వత చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను కేవలం దరఖాస్తులుగా కాకుండా, నగర పాలనను మరింత మెరుగుపరిచేందుకు వచ్చిన సూచనలుగా పరిగణించాలని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా అధికారులు పారదర్శకత, జవాబుదారీతనం, సమర్థవంతమైన పనితీరుతో విధులు నిర్వహించాలని కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఏ. రవీంద్రరావు, డాక్టర్ డి. చంద్రశేఖర్, కె. శకుంతల, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ సత్యకుమారి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (ఇన్‌చార్జి) డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, జె.డి. అమృత్, బి. చిన్నపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఇంటింటికి తెలుగుదేశం: బుద్ధా వెంకన్న



విజయవాడ, ఆగస్టు 24 (నేటి శుభోదయ):– పశ్చిమ లోని 39వ డివిజన్ నాలుగు స్తంభాల సెంటర్‌లో నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం, ాx= కార్యక్రమంలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని బుద్ధా వెంకన్న హామీ ఇచ్చారు. అదేవిధంగా ాx= కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితాను పరిశీలించి, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువై, ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని బుద్ధా వెంకన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శివ శర్మ, గుండవరపు హరి బాబు, రేగళ్ల లక్ష్మణ బడుగు గణేష్, ఖండవల్లి సాంబశివయ్య, నక్క కృష్ణ, నేరల నవీన్, కె తేజ, అబ్బాయి, గుణశేఖర్, = రవి కుమార్, దేవరాజు, నక్క వెంకట్రామయ్య, పమిడిమర్రు లోకేష్ విజయ్ కుమార్, గన్నవరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఐఆర్ 2026 హియరింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ, ఆగస్టు 24 (నేటి శుభోదయ):– విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర సోమవారం సాయంత్రం మారుతి నగర్‌లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, ఎస్ఐఆర్ 2026లో భాగంగా జరుగుతున్న హియరింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా ఒక హియరింగ్‌ను నిర్వహించడంతో పాటు, బీఎల్‌వోలు నిర్వహిస్తున్న హియరింగ్‌లను సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ 2026లో భాగంగా అన్మ్యాప్డ్ కేసులకు సంబంధించి అర్హులైన ఓటర్లకు నోటీసులు జారీ చేసి, నోటీసుల్లో పేర్కొన్న తేదీల్లో హియరింగ్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హియరింగ్‌కు హాజరయ్యే ప్రజలు భారత ఎన్నికల సంఘం సూచించిన పత్రాలను సమర్పించినట్లయితే వారి ఓటు హక్కును పరిరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అవసరమైన పత్రాలను సమర్పించలేకపోయిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారు నూతన ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కమిషనర్ తెలిపారు. తద్వారా ప్రతి అర్హుడి ఓటు హక్కును పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎవరైనా ఓటర్లకు నోటీసులు అందినప్పటికీ, అందులో పేర్కొన్న హియరింగ్ తేదీ దాటిపోయినట్లయితే వారు సంబంధిత ఏఈఆర్ఓ కార్యాలయాన్ని సంప్రదించి, హియరింగ్‌కు తప్పనిసరిగా హాజరై తమ ఓటు హక్కును



పరిరక్షించుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ పర్యటనలో ఏఈఆర్ఓ, పర్యవేక్షణ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) కే. దుష్యంత్, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సంస్థల ద్వారా ఉద్యోగావకాశాలు







విజయవాడ, ఆగస్టు 24 నేటి శుభోదయ : శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల వాణిజ్య మరియు మేనేజ్మెంట్ విభాగం వారు కళాశాల ప్రాంగణంలో క్యాంపస్ టు టెక్ ఎనేబుల్ ఫైనాన్సియల్ కెరీర్ అంశం పై విద్యార్థులకు సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. టి ఎన్ ఎస్ ఇండియా ఫౌండేషన్ వారితో ఎం ఓ యు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ స్పెషలిస్ట్, ఫైనాన్స్,టి ఎన్ ఎస్ ఇండియా ఫౌండేషన్, రిసోర్స్ పర్సన్ గా మిస్టర్ కౌసిక్ పరియా పాల్గొని ఫింటెక్ లోని ఉపాధి అవకాశాల గురించి వివరించారు. కమ్యూనికేషన్, టైం మేనేజ్మెంట్ , లీడర్ షిప్, డెసిషన్ మేకింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్, టీం వర్క్, బ్యాంకింగ్ నాలెడ్జ్, డేటా ఇంటర్ప్రిటేషన్, పోర్టఫోలి మేనేజ్మెంట్ అండ్ డిజిటల్ లిటరసీ అనే అంశాలు బి సి సెక్టార్ కి చాలా ముఖ్యమని వివరించారు ఫింటెక్ లో కెరీర్ గ్రోత్ ఎలా ఉంటుందో వివరిస్తూ రిలేషన్షిప్ మేనేజర్ స్థాయి నుంచి ఆడిట్ స్థాయి వరకు ఎలా ఎదగాలో దిశా నిర్దేశం చేశారు. అంతేకాకుండా విద్యార్థులకు 54 రోజుల శిక్షణలో పవర్ బి 1మరియు అడ్వాన్స్ ఎక్సెల్ కోర్స్ లు అందజేస్తామని పొందుపరిచారు. శిక్షణను పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ మరియు కాగనిజంట్ , అచ్చెంచర్ , హెచ్ పి లాంటి సంస్థలలో ప్లేసెమెంట్ అసిస్టెన్స్ అందజేస్తామని తెలియజేశారు కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్. పి.వి దుర్గావతి మాట్లాడుతూ టి. ఎన్. ఎస్.ఇండియా ఫౌండేషన్ సంస్థతో చేసుకున్న అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని విద్యార్థులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వాణిజ్య, మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్. వి. సంధ్యా లక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు

## హోటళ్లు, రెస్టారెంట్లు, ఆర్‌ఓ వాటర్ ప్లాంట్లపై ప్రజారోగ్య సిబ్బంది క్షేత్రస్థాయి తనిఖీలు



విజయవాడ, ఆగస్టు 24 (నేటి శుభోదయ):– హోటళు ,, రెస్టారెంట్లలో పారిశుద్ధ్య ప్రమాణాల్లో ఎటువంటి లోపాలు ఉండరాదని, ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ల ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని మాత్రమే అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు స్పష్టం చేశారు. తాగునీటి నాణ్యతపై నిరంతరం అవసరమైన పరీక్షలు నిర్వహించి, నీరు సురక్షితమైనదని నిర్ధారించుకున్న తర్వాతే ప్రజలకు సరఫరా చేయాలని ఆదేశించారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు సోమవారం ఉదయం నగరంలోని మూడు సర్కిళ్ల పరిధిలోని గవర్నర్‌పేట, వన్‌టౌన్, బందర్ రోడ్ తదితర ప్రాంతాల్లో ప్రజారోగ్య విభాగం సిబ్బంది హోటళ్లు, రెస్టారెంట్లు, ఆర్‌ఓ వాటర్ ప్లాంట్లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా హోటళ్లు, రెస్టారెంట్లలోని వంటగది పరిశుభ్రత, కిచెన్ ప్లాట్‌ఫామ్, ఎగ్జాస్ట్ ఫ్యాన్లు, వంట సామగ్రి, ఆహార పదార్థాల నిర్వహణ, వంట అనంతరం ఉత్పత్తి అయ్యే వ్యర్థాల తొలగింపు, వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసి, వినియోగదారులకు అందించేలా నిర్వాహకులకు సూచనలు చేశారు. పారిశుద్ధ్య ప్రమాణాలను సక్రమంగా పాటించని సంస్థలపై నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడంతో పాటు, లోపాలను వెంటనే సరిదిద్దుకోవాలని అధికారులు హెచ్చరించారు. హోటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రమైన వంటగదిని నిర్వహిస్తూ, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలపై ఉందని స్పష్టం చేశారు. ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు తాగునీటి నాణ్యతపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన నీటి పరీక్షలు ఆదేశాల మేరకు సోమవారం ఉదయంనగరంలోని మూడు సర్కిళ్ల పరిధి లోని గవర్నర్‌పేట, వన్‌టౌన్, బందర్ రోడ్ తదితర ప్రాంతాల్లో ప్రజారోగ్య విభాగం సిబ్బంది హోటళ్లు, రెస్టారెంట్లు, ఆర్‌ఓ వాటర్ ప్లాంట్లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా హోటళ్లు, రెస్టారెంట్లలోని వంటగది పరిశుభ్రత, కిచెన్ ప్లాట్‌ఫామ్, ఎగ్జాస్ట్ ఫ్యాన్లు, వంట సామగ్రి, ఆహార పదార్థాల నిర్వహణ, వంట అనంతరం ఉత్పత్తి అయ్యే వ్యర్థాల తొలగింపు, వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసి,వినియోగదారులకు అందించేలా నిర్వాహకులకు సూచనలు చేశారు. పారిశుద్ధ్య ప్రమాణాలను సక్రమంగా పాటించని సంస్థలపై నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడంతో పాటు, లోపాలను వెంటనే సరిదిద్దుకోవాలని అధికారులు హెచ్చరించారు. హోటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రమైన వంటగదిని నిర్వహిస్తూ, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిత యాజమాన్యా లపై ర్వహిస్తూ ప్రజలకు అధికారులు సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణలో పరిశుభ్రమైన వంటగదిని నిర్వహిస్తూ, ప్రజలకు ఆరోగ్యకరమైన పరిశుభ్రమైన వంటగదిని నిర్వహిస్తూ, ప్రజలకు ఆరోగ్యకరమైనభాగంగా నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఆర్‌ఓ వాటర్ ప్లాంట్లపై తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, పారిశుద్ధ్య ప్రమాణాల విషయంలో నిర్లక్ష్యం వహించే వారిపై ఎటువంటి మినహాయింపు లేకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో శానిటరీ సూపర్‌వైజర్లు అహ్మద్, సోమరాజు, రమేష్, ప్రజారోగ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం'

కోరుకొండ, ఆగస్టు 24, (నేటి శుభోదయ); ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ కావాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా రాజానగరం నియోజకవర్గం రాజానగరం మండలం దివాన్‌చెరువు గ్రామంలో రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందుతున్నాయా లేదా అనే విషయంపై ఆరా తీశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామ పర్యటనలో ప్రజలు తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర సమస్యలను బొడ్డు



వెంకటరమణ చౌదరి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ 'ప్రజల విశ్వాసమే మా బలం. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా ప్రతి రోజూ ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం తెలుగు దేశం పార్టీ బాధ్యత. ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి,



పారదర్శక పాలనే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం' అని పేర్కొన్నారు. తమ వద్దకే వచ్చి సమస్యలను తెలుసుకోవడం పై ప్రెసిడెంట్ పంచ కట్ల నాగు, వంక మల్లిబాబు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ దాసరి శ్రీను, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పలివేల లక్ష్మణ్, క్లస్టర్ నైన్ సత్యానందం, తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కూటమిదే విజయం





అనంత పురం బ్యూరో ఆగస్టు 24 నేటి శుభోదయ సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. కర్నూలు జిల్లా ఆలూరు నియోజక వర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. నియోజక వర్గంలో పరిశ్రమలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాబోయే విద్యా సంవత్సరం నుంచి ఆలూరులో బీసీ గురుకుల పాఠశాలను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో పనిచేసిన ఇరిగేషన్ శాఖ మంత్రులకు పోలవరం సహా ఇతర సాగునీటి ప్రాజెక్టులకుపై కనీసం అవగాహన సైతం లేదన్నారు. ప్రజల మెప్పు పొందేలా పాలిస్తున్న కూటమి ప్రభుత్వంపై జగన్, ఆయన బ్యాచ్ ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. మెగా డీఎస్సీలో ఎటువంటి అక్రమాలు జరగకపోయినా బురదజల్లుతున్నారని మండిపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆలూరు నియోజక వర్గంలో కూటమి అభ్యర్థుల విజయానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులకు, కార్యకర్తలకు మంత్రిసవిత దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి కర్నూలు జిల్లా ఆలూరు నియోజక వర్గంలో మంత్రి సవిత సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులతో స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీలకతీతంగా ఆలూరు నియోజక వర్గంలో అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ఒకవైపు సూపర్ సిక్స్ పథకాలు, ఇతర సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే నియోజక వర్గంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, కాలువల సహా ఇతర మౌలిక సదుపాయాలను విస్తృతంగా నిర్మిస్తున్నామన్నారు. ఆలూరులో బీసీ గురుకులం బీసీల అభ్యున్నతి కోసం సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో అత్యధిక శాతం లబ్ధి పొందుతున్నది బీసీలేనన్నారు. నియోజక వర్గంలో అత్యధిక మంది బీసీలు ఉన్నారని, వారి బిడ్డలకు నాణ్యమైన విద్యనందించడానికి స్థానిక టీడీపీ నియోజక వర్గ ఇన్చార్జి వైకుంఠం జ్యోతి కోరారన్నారు. ఆమె వినతి మేరకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఆలూరులో బీసీ గురుకుల పాఠశాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రతి నియోజక వర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగా ఆలూరులో టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. ఆ మంత్రులకు ఇరిగేషన్ పై అవగాహనే లేదు..లి రాష్ట్రంలో ఒక వైపు సంక్షేమంతో పాటు అభివృద్ధిని సీఎం చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టుల పనులు విస్తృతంగా సాగుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే, రాయలసీమకు తాగు, సాగునీరు పుష్కలంగా లభిస్తుందన్నారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడిదేనన్నారు. గత ప్రభుత్వంలోని జలవనరుల శాఖ మంత్రులకు పోలవరం సహా ఇతర సాగునీటి ప్రాజెక్టులపై అవగాహన లేదన్నారు. అటువంటి వారు రాయలసీమ ఎత్తిపోతల పథకం, ఇతర సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని మంత్రి సవిత విమర్శించారు. ఓర్వలేకే మెగా డీఎస్సీపై విమర్శలు రాష్ట్ర ప్రజల మెప్పు పొందేలా కూటమి ప్రభుత్వం పాలిస్తుండడంతో జగన్ ఓర్వలేకపోతున్నారని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. మాట్లాడడానికి ఏ అంశమూ లేకపోవడంతో, మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీ అంటే చంద్రబాబు అని, చంద్రబాబు అంటే డీఎస్సీ అని అన్నారు. త్వరలో మరో డీఎస్సీ కూడా నిర్వహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఆలూరులో కూటమిదే విజయంలి త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆలూరు నియోజక వర్గంలో కూటమిదే విజయమని మంత్రి సవిత ధీమా వ్యక్తంచేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా, సమన్వయంతో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు టీడీపీ నియోజక వర్గ ఇన్చార్జి వైకుంఠం జ్యోతి నాయకత్వంలో పసుపు శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. అంతకుముందు ఆలూరుకు వచ్చి మంత్రి సవిత... మంత్రి నిమ్మల రామానాయుడితో కలిసి శంకులమ్మ దేవస్థానంలో పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా స్థానిక టీడీపీ కార్యాలయానికి చేరుకుని పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు కార్పొరేషన్ చైర్మన్లు బొజ్జమ్మ సావిత్రి, పార్థతమ్మ, దేవేంద్రప్ప పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, పార్టీ నియోజకవర్గ పరిశీలకులు ఆదినారాయణ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'రైతులకు పుంత రోడ్లు, వ్యవసాయ శాఖ నూతన కార్యాలయం నిర్మాణం వేగవంతంగా నిర్మించాలి..'

### - రాజానగరం నియోజక వర్గం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ సమావేశంలో తీర్మానం..!

నియోజకవర్గం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం అధ్యక్షురాలు శ్రీమతి తనకాల వెంకట రమణమ్మ నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులకు పుంత రోడ్లు, నూతన కార్యాలయం నిర్మాణం వేగవంతంగా నిర్మించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కోరుకొండ, రాజానగరం, సీతానగరం మండలాల్లో గ్రామాలలో ప్రజలకు అందుబాటులో రైతు బజార్లు ఏర్పాటు చేయాలని తీర్మానం చేసినట్లు ఏ.ఎం.సి.ఉపాధ్యక్షురాలు ముక్కా వెంకటలక్ష్మీ రాంబాబు తెలియజేసారు. ప్రజలు, రైతుల సంక్షేమానికి కూటమి



ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సి. డైరెక్టర్లు, వ్యవసాయ శాఖ



అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## సోషల్ మీడియా ద్వారానే మోసాలు అధికంగా జరుగుతున్నాయి

### -సౌత్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ కె. మానస - అనుమానాస్పద లింకులను టచ్ చేయొద్దు







విజయవాడ, ఆగష్టు 24 నేటి శుభోదయ: సోషల్ మీడియా ద్వారానే మోసాలు అధికంగా జరుగుతున్నాయని, సైబర్ నేరాల విషయంలో 1930 నెంబర్ కి ఫిర్యాదు చేయవలసిన నంబర్181 ఉమెన్ హెల్ప్ లైన్ నంబర్ 1972 మాదకద్రవ్యాల గురించి సమాచారం అందించి ఫిర్యాదు చేయవలసిన ఈ మూడు నెంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని సౌత్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ కె. మానస కోరారు. సోమవారం శ్రీ దుర్గామల్లేశ్వర సిద్దార్ధ మహిళా కళాశాల లో ఎన్. ఎస్. ఎస్. విభాగం యూనిట్ 1,2,3 సైబర్ క్రైమ్, డ్రగ్ అవేరేనెస్ పై నిర్వహించిన అవగాహనా సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారానే మోసం ఎక్కువగా జరుగుతోందని, అనుమానాస్పద ఏపీకె లింక్స్ ను ముట్టుకోవద్దని అన్నారు. ట్రూకాలర్ లో తెలియని నెంబర్లను గుర్తించి, తెలిసిన కాల్స్ కు మాత్రమే స్పందించాలని సూచించారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్ ఎస్. ఐ. ఎన్ .వి . లక్ష్మి మాట్లాడుతూ ఫేస్బుక్ , ఇంస్టాగ్రామ్ లో వచ్చే మోసపూరిత లింకులను క్లిక్ చేయవద్దని, ఫ్రెండ్ ఎ. పి. పి. స్నాప్చాట్ , బెట్టింగ్ గేమ్స్, అపరిచిత వ్యక్తులతో చాటింగ్ వల్ల జరిగే మోసాల గురించి, ప్రైవేట్ యాప్ ల వాడకం వల్ల ఫోన్ లోని డేటాను సైబర్ నేరగాళ్లు యాక్సెస్ చేసి మార్ఫింగ్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి .వి . దుర్గావతి మాట్లాడుతూనెంబర్లను గుర్తించి, తెలిసిన కాల్స్ కు మాత్రమే స్పందించాలని సూచించారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్ ఎస్. ఐ. ఎన్ .వి . లక్ష్మి మాట్లాడుతూ ఫేస్బుక్ , ఇంస్టాగ్రామ్ లో వచ్చే మోసపూరిత లింకులను క్లిక్ చేయవద్దని, ఫ్రెండ్ ఎ. పి. పి. స్నాప్చాట్ , బెట్టింగ్ గేమ్స్, అపరిచిత వఉండాలని, కష్టాలను ఎదుర్కొనేందుకు ఆత్మస్థైర్యం కావాలని, ఇవి తాత్కాలిక ఉపశమనాన్ని ఇచ్చి జీవితాన్ని విచ్ఛిన్నం చేస్తాయని, పిల్లల ప్రవర్తనలో వచ్చే మత్తు పదార్థాలకు దూరంగా సైబర్ నేరాల విషయంలో 1930 నెంబర్ కి ఫిర్యాదు చేయవలసిన నంబర్181 ఉమెన్ హెల్ప్ లైన్ నంబర్ 1972 మాదకద్రవ్యాల గురించి సమాచారం అందించి ఫిర్యాదు చేయవలసిన ఈ మూడు నెంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని సౌత్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ కె. మానస కోరారు. సోమవారం శ్రీ దుర్గామల్లేశ్వర సిద్దార్ధ మహిళా కళాశాల లో ఎన్. ఎస్. ఎస్. విభాగం యూనిట్ 1,2,3 సైబర్ క్రైమ్, డ్రగ్ అవేరేనెస్ పై నిర్వహించిన అవగాహనా సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారానే మోసం ఎక్కువగా జరుగుతోందని, అనుమానాస్పద ఏపీకె లింక్స్ ను ముట్టుకోవద్దని అన్నారు. ట్రూకాలర్ లో తెలియని నెంబర్లను గుర్తించి, తెలిసిన కాల్స్ కు మాత్రమే స్పందించాలని సూచించారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్ ఎస్. ఐ. ఎన్ .వి . లక్ష్మి మాట్లాడుతూ ఫేస్బుక్ , ఇంస్టాగ్రామ్ లో వచ్చే మోసపూరిత లింకులను క్లిక్ చేయవద్దని, ఫ్రెండ్ ఎ. పి. పి. స్నాప్చాట్ , బెట్టింగ్ గేమ్స్, అపరిచిత వఉండాలని, కష్టాలను ఎదుర్కొనేందుకు ఆత్మస్థైర్యం కావాలని, ఇవి తాత్కాలిక ఉపశమనాన్ని ఇచ్చి జీవితాన్ని విచ్ఛిన్నం చేస్తాయని, పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులు – ఒంటరిగా ఉండడం, కోపం, స్నేహితుల వలయంలో తేడాలు వంటివి తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని, వెంటనే అనుమానం వస్తే కౌన్సిలింగ్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ .స .స ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ కె . సరళ, టి . నాగరాణి, పి . భారతి, కమిటీ సభ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ డిజిటల్ & ప్రింట్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక.




విజయవాడ, ఆగష్టు 24 నేటి శుభోదయ : ఆంధ్రప్రదేశ్ డిజిటల్ అండ్ ప్రింట్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం రాష్ట్ర జనరల్ సెక్రటరీ వల్లూరు మధుసూదన రావు అధ్యక్షతన జరిగింది..ఈ సమావేశమూకీ ఆంధ్రప్రదేశ్ డిజిటల్ అండ్ ప్రింట్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం, జర్నలిస్టుల భద్రత సంక్షేమం కోసం ఐక్యంగా అందరూ కలిసి పని చేయాలని,జర్నలిస్టుల అందరూ ఐక్యతగా హక్కులు సాధించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో 28 జిల్లాలో నూతన కమిటీలు ఏర్పాటు చేసుకొని నూతన అధ్యక్షులను ఏర్పాటు చేసుకోవాలని,నూతన సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర నాయకులకు దిశ నిర్దేశాలు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ డిజిటల్ ప్రింట్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ వల్లూరు మధుసూదనరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో జర్నలిస్టుల హక్కులు ఆయన అక్రిడేషన్ కార్డ్ లు సాధనకు పనిచేస్తాం అని, అదేవిధంగా అక్రిడేషన్ కమిటీలో భాగస్వామ్యం కావడానికి అందరం రాష్ట్రంలో సభ్యత్వాలను పెంచుకోవాలిసియన్ అవశ్యకత ఉందని తెలియజేశారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అనిల్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ ప్రింట్ మీడియా రంగం ఇప్పుడు ఎంతో ముందు ఉందని,ఎప్పుడూ టెక్నాలజీ ప్రకారం డిజిటల్ మీడియా ప్రాధాన్యత ఎంతో మధుసూదనరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో జర్నలిస్టుల హక్కులు ఆయన అక్రిడేషన్ కార్డ్ లు సాధనకు పనిచేస్తాం అని, అదేవిధంగా అక్రిడేషన్ కమిటీలో భాగస్వామ్యం కావడానికి అందరం రాష్ట్రంలో సభ్యత్వాలను పెంచుకోవాలిసియన్ అవశ్యకత ఉందని తెలియజేశారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అనిల్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ ప్రింట్ మీడియా రంగం ఇప్పుడు ఎంతో ముందు భాగస్వామ్యం కావడానికి అందరం రాష్ట్రంలో సభ్యత్వాలను పెంచుకోవాలిసియన్ అవశ్యకత ఉందని తెలియజేశారు. రాష్ట్ర ఆర్గనైజింగఉందని,ఎప్పుడూ టెక్నాలజీ ప్రకారంఅవసరం అని తెలియజేశారు. ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా మొట్ట మొదటి గా డిజిటల్ మీడియా అసోసియేషన్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అనిల్ కుమార్ సంతోషం వ్యక్తం చేసేరు. ఏపీ డిజిటల్ ప్రింట్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ సంస్థ డెవలప్మెంట్ కోసం అందరూ సభ్యత్వాలు చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో నూతన ఆంధ్రప్రదేశ్ డిజిటల్ ప్రింట్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ప్రకటించడం జరిగింది.

**నూతన కమిటీ**

రాష్ట్ర అధ్యక్షులుగా గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి, గౌరవ అధ్యక్షులు గా సూర్య ప్రకాశరావు, ఉపాధ్యక్షులుగా రొడ్డా తిరుపతయ్య, కొండిసెట్టి సురేష్ బాబు, గూడూరి ప్రసాద్, జనరల్ సెక్రటరీలుగా వల్లూరు మధు సుధను రావు,కోశాధికారిగా పి. ఎల్.శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అనిల్ కుమార్, కార్యదర్శిగా నవీన్, షేక్ షాజీద్, కార్యవర్గ సభ్యులుగా కర్ర.నాగిరెడ్డి. మామిడాల శ్రీనివాసరావు. సుధీర్ కుమార్. ఆంధ్రప్రదేశ్ డిజిటల్ ప్రింట్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

# అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న ప్రతి అర్హుడికి సీఎంఆర్ఎఫ్ అందేలా కృషి చేస్తా

**-ఎమ్మెల్యే వెనిగండ్ల రాము భరోసా -గుడివాడ ప్రజా వేదికలో సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల పరిశీలన. -బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాము -కులం, మతం, పార్టీ తేడా లేకుండా ప్రతి అర్హుడికి ముఖ్యమంత్రి సహాయనిధి అందుతుంది -నియోజకవర్గానికి రికార్డు స్థాయిలో నిధులు తీసుకొచ్చాం.**



గుడివాడ ఆగస్టు 24 నేటి శుభోదయ : గుడివాడ నియోజకవర్గంలో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిధి అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము భరోసా ఇచ్చారు. గుడివాడ ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు సీఎంఆర్ఎఫ్ కోసం ఎమ్మెల్యే రామును కలిశారు. ప్రజా వేదిక కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరి అర్జీ పత్రాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పరిశీలించారు. దరఖాస్తుల్లో అవసరమైన పత్రాలు లేని వారికి వాటిని సమర్పించాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిధి అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల పరిశీలన సందర్భంగా బాధితుల ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు. చికిత్సకు సంబంధించిన వివరాలను తెలుసుకుని ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనారోగ్యం కారణంగా పేద కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వ సహాయం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా గుడివాడ నియోజకవర్గంలో ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రతి అర్హుడికి ముఖ్యమంత్రి సహాయనిధి అందేలా తన వంతు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఇప్పటికే గుడివాడ నియోజకవర్గానికి రికార్డు స్థాయిలో సీఎంఆర్ఎఫ్ నిధులు తీసుకొచ్చామని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే... అవసరమైన పత్రాలను పరిశీలించి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పేద కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే రాము అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి సహాయనిధి అందేలా నిరంతరం పనిచేస్తామని భరోసా ఇచ్చారు. సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, నియోజకవర్గంలోని ప్రాంతాలకు చెందిన టిడిపి నేతలు తేనెల ఏడుకొండలు, మళ్లీ పెద్ది సుబ్రహ్మణ్యం, అరిపిరాల రవి, భద్రయ్య, నంబూరి రాకేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**-- నంద్యాల నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సమగ్ర చర్చ**

నంద్యాల, ఆగష్టు 24, నేటి శుభోదయ : నంద్యాల పట్టణంలోని మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్‌సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ సందర్భంగా నంద్యాల నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం, త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిలు విస్తృతంగా చర్చించారు. జిల్లా సమగ్రాభివృద్ధికి, ప్రజలకు సంక్షేమ ఫలాలు వేగంగా చేరేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ముందుకురుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి సాగాలని వారు నిర్ణయించారు. నియోజకవర్గ ప్రగతికి సంపూర్ణ సహకారం అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.



# కేబుల్ ఛానళ్ళ సమస్యలు పరిష్కరించండి

**--- ఐపీ టీవీలకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి --- మీడియా అకాడమీ ఛైర్మెన్ కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**

హైదరాబాద్, ఆగస్టు 24, నేటి శుభోదయం : రాష్ట్రవ్యాప్తంగా కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నాయకత్వంలో పలువురు కేబుల్ ఛానళ్ళ నిర్వాహకులు, ఫెడరేషన్ నాయకులు సోమవారం తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మెన్ కె. శ్రీనివాస్ రెడ్డిని కలిసి కేబుల్ ఛానళ్ళ అక్రెడిటేషన్ కార్డుల సమస్య పై చర్చించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతితో కేబుల్ నెట్వర్క్ ద్వారా నడుస్తున్న కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని, దీనివల్ల ఆయా ఛానళ్ళలో పని చేస్తున్న జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఎంతోమంది సీనియర్ జర్నలిస్టులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి కొన్నేళ్ళుగా నడుపుతున్న కేబుల్ న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో అన్యాయం చేయడం తగదని, ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక సహాయం లేకపోయినప్పటికీ జర్నలిజం పట్ల వారికున్న మక్కువతో కష్ట నష్టాలకోర్చి నడుపుతున్న కేబుల్ ఛానళ్ళకు ప్రభుత్వం ఇచ్చే ఏకైక అక్రెడిటేషన్లు కూడా సరిగా ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో చాలా కేబుల్ నెట్వర్క్ సంస్థలు కొత్త టెక్నాలజీతో ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ) నెట్వర్క్ ద్వారా న్యూస్ ఛానళ్ళను నడుస్తున్నాయని, సీనియారిటీ ఉన్న ప్రతి కేబుల్ ఛానల్ తో పాటు అన్ని అర్హతలున్న కొత్త ఛానళ్ళకు, ఐపీ ఆధారిత న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య కోరారు. కేబుల్ ఛానళ్ళ సంఖ్య, జర్నలిస్టుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కేబుల్ చానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు తగ్గించకుండా, కనీసం గతంలో ఇచ్చిన మాదిరిగా, జిల్లాకు 4, రాష్ట్ర స్థాయిలో 12 కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి అన్నారు. ఇప్పటికే అన్ని అర్హతలతో అక్రెడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న కేబుల్ ఛానళ్ళకు వెంటనే కార్డులు ఇవ్వాలని, ఐపీ నెట్వర్క్ లో నడుస్తున్న న్యూస్ ఛానళ్ళను కూడా గుర్తించి అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. అనంతరం వారు ఛైర్మన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో-కన్వీనర్ ఎస్. రవికుమార్, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు గిరిబాబు, వెంకట్, కుమారస్వామి, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు

# లవ్ జిహాద్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




విజయవాడ, ఆగస్టు 24 (నేటి శుభోదయ):– లవ్ జిహాద్ కారణంగా గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఏఈ నూకరాజు కుటుంబానికి న్యాయం జరగాలని, సాధిక్ ఖాన్ లాంటి వ్యక్తులకు కఠిన శిక్షలు పడాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎ.న్ మాధవ్ అన్నారు. మాధవ్ ఆదేశాల మేరకు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ సూచనలతో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్లో మండల అధ్యక్షులు గొట్టుముక్కల రమేష్ రాజు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం రమేష్ రాజు మాట్లాడుతూ లవ్ జిహాద్ సంఘటనలు రాష్ట్రంలో కోకొల్లలుగా జరుగుతున్నాయని, పోలీసులు ఈ విషయం లో కటినంగా వ్యవహరించిన సంఘటన ఒక్కటి కూడా లేదని అన్నారు. అందుకే బాధితులు ఆత్మహత్యే శరణ్యం అని అనుకుంటున్నారని అన్నారు. ఇదే లవ్ జీహాద్ ముఠాకు అవకాశంగా మారుతుంది అని అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్లో బిజెపి నాయకులు, కార్యకర్తలు కంప్లైంట్ ఇచ్చారు. ఈ అంశాన్ని రాష్ట్ర డిజిపి, హోం మంత్రి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని మన ప్రాంతంలో ఇటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. సమాజంలో జరుగుతున్న ఇటువంటి సంఘటనలు హిందూ సమాజం గుర్తించివినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్లో మండల అధ్యక్షులు గొట్టుముక్కల రమేష్ రాజు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం రమేష్ రాజు మాట్లాడుతూ లవ్ జిహాద్ సంఘటనలు రాష్ట్రంలో కోకొల్లలుగా జరుగుతున్నాయని, పోలీసులు ఈ విషయం లో కటినంగా వ్యవహరించిన సంఘటన ఒక్కటి కూడా లేదని అన్నారు. అందుకే బాధితులు ఆత్మహత్యే శరణ్యం అని అనుకుంటున్నారని అన్నారు. ఇదే లవ్ జీహాద్ ముఠాకు అవకాశంగా మారుతుంది అని అజిత్ సింగ్ నగర్ పోలీస దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని బీజేపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మదేవర రత్నకుమారి, తూములూరి చైతన్య శర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో వంగల రామకృష్ణ, జి. స్వరూపా రాణి, వెంకట్, పార్వతి బాయ్, కుమార్, లలిత, బొమ్మదేవర శ్రీనివాసరావు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో...జనసేన పార్టీ అత్యవసర ముఖ్య సమావేశం..,!!






కోరుకొండ, ఆగస్టు 24 (నేటి శుభోదయ) రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అత్యవసర సమావేశం 25 వ, తేదీ మంగళవారం సాయింత్రం 3 గంటలకు కోరుకొండ మండలం జంబూపట్నంలోని 'రాజు కన్వెన్షన్ సెంటర్' నందు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల వారికి ఆహ్వానం పలుకుతున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, జన సైనికులు, వీర మహిళలతో జనసేన పార్టీ అత్యవసర ముఖ్య సమావేశం జరుగుతుందని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలియజేసారు. ప్రతి ఒక్కరు ఈ ప్రకటనను పిలుపుగా భావించి, విధిగా సమావేశానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేసారు ఎజెండా 1) గ్రామ పంచాయతీ ఎన్నికలు – ఒక పరిశీలన 2) సర్పంచ్, వార్డు లకు పోటీ చేయాలి అనుకునే వారు పూర్తి వివరాలతో సమావేశానికి హాజరు కావాలి....3)గ్రాుజ మరియు వీరుజ లు ఎన్నికులు ఆసక్తి, పోటీ చేసే ఉద్దేశం ఉన్నవారు, ఎన్నికలు ఎదుర్కొనే సమగ్ర ప్రాణాలిక, కూటమి పార్టీలతో సమన్వయం....4) కూటమి పార్టీలతో సీట్ల సర్దుబాటు... 5) రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం తదితరులు అంశాలపై చర్చించడం జరుగుతుందని ఎమ్మెల్యే బలరామకృష్ణ పేర్కొన్నారు. ఈ ప్రకటన ను ఆహ్వానంగా భావించి ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా ఈ అత్యవసర ముఖ్య సమావేశానికి హాజరు కావలసిందిగా ఎమ్మెల్యే కార్యలయం వర్గాలు, జనసేన సీనియర్ నాయకులు విజ్ఞప్తి చేసారు.

## అర్జీదారులతో నేరుగా మాట్లాడి సంతృప్తికరంగా సమస్యలు పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి**

కర్నూలు, ఆగస్టు 24: అర్జీదారులతో నేరుగా మాట్లాడి సంతృప్తికరంగా సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటో రియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీ ఆర్ఎస్)లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, స్పష్టమైన ఎండార్స్మెంట్ అందచేసి గడువు లోపు అర్జీలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పరిష్కరించే అధికారి ప్రతి అర్జీ ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. వాస్తవాలను పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. భూసమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. రీ ఓపెన్ అయిన కేసుల పై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .